నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 14, అక్టోబర్ 2023 16 పేజీలు




# పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపట్టాలి : కలెక్టర్




16లో...

# పట్టు వీడని బీసీలు

కోరిన సీట్లు ఇవ్వాలని డిమాండ్


బీసీలకు ప్రాధాన్యత ఇస్తామంటున్న

ప్రభాతవార్త సూర్యాపేట



జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కోరిన సీట్లు సాధించేందుకు బీసీలు గట్టి పట్టుమీద ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం పై చిలుకు కలిగిన బీసీలు ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత కల్పించకపోతే సత్తా చూపిస్తామంటున్నారు.అన్ని పార్టీల్లోని బిసిలు ఐక్యతారాగం పాడుతూ ఆయా పార్టీల నుంచి ఆశించిన సీట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల అధిష్టానాలను కలిసి విన్నవించారు. దీంతో కాంగ్రెస్, బిజెపి అధినాయకత్వం సీట్ల కేటాయింపులో ఆలోచనలో పడింది. రాష్ట్రంలోనే 119 శాసనసభ స్థానాల్లో 34 ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీసీలు డిమాండ్ చేశారు. 25 వరకు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ హామీ ఇచ్చింది. అయినప్పటికీ కాంగ్రెస్‌పార్టీలోని బీసీ నాయకులు కొంత మేరకు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానంపై ఒత్తిడి కూడా తెచ్చారు.

వివరాలు 2 పేజీలో...



# ఎన్నికల వేళ కాసుల గోల

ఎంత అభివృద్ధి చేసినా... తప్పని కాసుల లీల...

రాజకీయం కాదు... కాదు.. వ్యాపారం..

పోటీదారులంతా... పెట్టుబడుదారులేనా

## డబ్బుకు ఓటరు దాసోహమా.....?

గరిడేపల్లి, ప్రభాతవార్త : ఎన్నికలొచ్చాయంటే....కొంతమందికి పండగే.. పండుగ.. ఎన్నికల వేళ..ఈ కాసుల గోల పెద్ద రచ్చే చేస్తుంది....ఈరోజుల్లో డబ్బేవరికి చేదు మరి అందుకే ఎలక్షన్లు వచ్చాయంటే నెల రోజులు పండుగే పండగ..గతంలో జనరల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే...ఎంపి ఎన్నికల్లో పెద్దగా డబ్బు పంపిణి ఉండేదికాదు.. అప్పట్లో పార్టీలకు పనిచేసే నాయకులకు....కార్యకర్తలకు....ముఖ్య అనుచరవర్గానికి ఖర్చులుంటాయి కాబట్టి వారికి కొంత డబ్బులిచ్చేవారు..కాని రానురాను అది కాస్తా ఓటరు వరకు చేరింది..... పార్టీలు....పోటీదారులు.. విజయమో...వీరస్వర్గమో తేల్చుకునేందుకు ఓటరును లొంగదీసుకునేందుకు డబ్బే ప్రధాన అస్త్రంగా భావించి డబ్బుల పంపిణి అలవాటు చేశారు.

వివరాలు 2 పేజీలో...

# హస్తం ఎరుపెక్కనుందా..?

- బిఆర్ఎస్‌ను ఓడించేందుకు గళం కలపనున్న కమ్యూనిస్ట్‌లు
- అయోమయంలో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ కార్యకర్తలు
- హ్యాట్రిక్ విజయం కోసం కూసుకుంట్ల ప్రయత్నం

మునుగోడు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర సాధనలో కీలక భూమి పోషించి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎదురులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ విజయ పరంపరను చాటుకుంటూ వస్తుంది. పట్టిందల్లా బంగారం అన్న చందంగా ఎక్కడ ఏ ఎన్నికలు జరిగినా విజయం సాధిస్తూ ముందుకు అడుగులేస్తుంది. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వాన్ని రాష్ట్రంలో గద్దె దించేందుకు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్ట్‌లతో కాంగ్రెస్ పార్టీ పొత్తులు పెట్టుకొని హస్తంఎరుపెక్కనుందా తెలుస్తుంది. బిఆర్ఎస్‌ను ఓడించేందుకు కమ్యూనిస్ట్‌లు గళం కలపనున్నారు.

వివరాలు 2 లో..



## కొండమల్లేపల్లిలో భారీగా నగదు పట్టివేత



16

## పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా గాంజాయి పట్టివేత



16

# ఎన్నికల వేళ... కాసుల గోల

మొదటి పేజీ తరువాయి

మొదట ఎవరి పార్టీవారు వారి అనుకూలమైన ఓటర్లకు బూత్‌లెవల్లో పంపిణి ప్రారంభించారు. అది కాస్తా ఇప్పుడు ఆ పార్టీ...ఈపార్టీ...మనపార్టీ అనేది లేకుండ ప్రతి ఓటరుకు డబ్బు అందించేవిధంగా పరిస్థితి మారిందంటే ఆఘనతంతా....రాజకీయ నాయకులదే...కదా...! ఓట రుకు డబ్బు...మద్యం, ఇతర వస్తువులు....అలవాటు చేసి రాజకీయపార్టీలు చేతులు కాల్చుకున్నాయి....ఇప్పుడు ఎంత అభివృద్ధి చేసినా....చివరకు గెలుపు ఓటములను పంపిణి చేసే కాసులే నిర్ణయిస్తున్నాయనేది వాస్తవం....నిఘా నేత్రాలు,,,,అధికార యంత్రాంగాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా... ఎంత పనిచేసినా... ఈతతంగం మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లు సాగుతుందనేది అందరికి తెలిసిందే.....ఈ కాసుల గోల ఒక్క అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లలో మాత్రమే కాదు...అది ఏ ఎలక్షన్ అయినా.... వార్డు మెంబర్ ఎలక్షన అయినా....పార్లమెంట్ ఎలక్షన అయినా ఒకటే మంత్రం.....అభివృద్ధి మంత్రం అనుకుంటున్నారా...అయితే మీరు పప్పులో కాలేసినట్లే......అభివృద్ధి మంత్రం కాదు.....అదేనండి కాసుల మంత్రం... కాదంటారా...? ఈపంపిణి అంతా పెద్ద తతంగం.... చివరికి... ప్రజాస్వామ్య దేశంలో రాజకీయాన్ని పెద్ద వ్యాపారమే చేశారనటంలో అతియోశక్తి లేదు....ఒకప్పుడు రాజకీయం అంటే సమాజసేవగా గుర్తింపు ఉండేది....ఇప్పుడు రాజకీయమా....కాదు..కాదు వ్యాపారం...ఇందులో పోటీదారులంతా...పెట్టుబడుదారులే....ఈ రాజకీయ పందేరంలో ఓడిపోయినవారు వ్యాపారంలో నష్టపోయినట్లు....గెలిచినవారు లాభపడినట్లు భావించాల్సి న పరిస్థితి దాపురించింది.. ఈ ఎన్నికల వేళ ఎన్ని సిత్రాలు ఉంటాయో మరి....ఎన్నికల్లో కాసు లు పంపిణి పెద్ద లక్ష్యం.....ఈ కాసులు తామే పంపిణి చేసేందుకు నమ్మకమే మంత్రంతో నాయకుని మదిని దోచేందుకు ప్రయత్నాలు చేసే నాయకులు,,,కార్యకర్తలు కొంతమంది ఉంటే...ఇదేమి లేకుండా పార్టీకోసం...నాయకునికోసం నిజాయతీగా పనిచేసేవారు కొంతమంది ఉంటారు. ఈ పెద్ద ప్రహసనంలో ఒక్కోసారి రాజ కీయ నాయకులు(వ్యాపారులు) పెట్టుబడిదారులు బలైపోతుంటారు...గతంలో అంగబలం...అర్ధబలం ఉంటేనే రాజకీయాల్లో రాణించగలుగుతారని నానుడి...కాని ఇప్పుడు ఆర్థికంగా బలంగా ఉంటే చాలు....ఇంక ఏ బలం ఉండాల్సి అవసరంలేదు అన్నది జగమెరిగిన సత్యం....ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో అనధికారికంగా 30 నుంచి 40 కోట్లకు పైగానే ఖర్చు చేస్తున్నట్లు ఒక అంచనా....ఈలెక్కన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక పార్టీకి సంబంధించిన పోటీదారులు ఖర్చు చేసే మొత్తం సుమారు 500 కోట్లు ....ఇదేవిధంగా ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న అభ్యర్థికూడా ఇదే లెవల్లో ఖర్చు పెడితే 1000 కోట్లు అనధికారికంగా ఖర్చు చేస్తున్నట్లే.. ఇదంతా ముఖాముఖి పోటి ఉన్న దగ్గర...గట్టిగా త్రిముఖ పోటి ఉన్న దగ్గర మరో 500 కోట్లు లెక్కలోకి వచ్చినట్లే ఇలా రాజకీయ పెట్టుబడులతో పదవులు సాధించినప్పటికి మళ్లి ప్రజాసేవ చేయాల్సి ందే....అభివృద్ధి పనులు చేపట్టాల్సి ందే...కాని కాసుల పంపిణితో గెలిచిన ప్రజాసేవకున్ని కాదు..కాదు..రాజకీయ వ్యాపా రిని ప్రశ్నించే హక్కు ఓటరు కోల్పోతున్నాడనేది ఇక్కడ గమనించాల్సి న అంశం.... ఈ రాజకీయ క్రీడలో ప్రశ్నించే వ్యక్తిత్వం కాసుల కబంధ హస్తాల్లో నలిగి పోతుందనేది నగ్నసత్యం. అయితే ఇదంతా ఎలా మారాలి....ఎక్కడ మారాలి...విజ్ఞానం అంతా ఎమైపోతుంది...యువత అంత ఎందుకిలా అందరిలా దాసోహం అవుతున్నారనేది నేటి సమాజంలో సమాధానంలేని ప్రశ్నగా మిగిలింది...ఓటరకు డబ్బు అందుతేనే ఓటు వేస్తాడా....ఎన్నికల్లో డబ్బు ప్రవాహానికి అడ్డుకట్ట వేయలేరా...యువత దీనిపై నడుం బిగించాల్సి న అవసరం ఎంతైనా ఉంది...భావితరాలకు ఏం మెసేజ్ ఇస్తున్నట్లు....ఎన్నికల్లో డబ్బు పంపిణికి అడ్డుకట్టవేసేందుకు నిఘా సంస్థలు, ఎలక్షన్ కమీషన్ అనేక యాప్‌లను, వెబ్‌సైట్‌లను మన ముందుకు తీసుకొచ్చింది...ఈ టెక్నాలజిని ఉపయోగించి యువత ఎంతమేరకు వీటిని ఉపయోగిం చి డబ్బు పంపిణికి అడ్డుకట్ట వేసే విషయంలో ఎంత మేరకు పాత్రదారులవుతారో...వేచి చూడాల్సి ందే... దీనిపై ఆలోచించాల్సి న పరస్థితి నేటి తరం ముందు ఉన్నది అనేది వాస్తవం.....

# పట్టు వీడని బిసిలు

మొదటి పేజీ తరువాయి

మూడు నాలుగు రోజుల్లో టికెట్లు ఖరారు కానున్నందున ఎంతమంది బిసిలకు ఇవ్వనున్నారో తేలనుంది. ఆశావాహులకు రాకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. బిసిలకు కాంగ్రెస్‌లో సరైన ప్రాధాన్యత లేదంటూ జనగామ సీటు బిసికి ఇవ్వరనే అనుమానంతో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గేకు పంపారు. పరిస్థితులను గమనిస్తే పొన్నాల బాటలో మరెంత మంది బిసి నాయకులు ఉన్నారో టికెట్లు ఖరారైతే కాని స్పష్టత రాదు. మొదటి నుంచి పార్టీని అంటిపెట్టుకొని పనిచేస్తున్న బిసిలకు టికెట్లు ఇవ్వకపోతే వారిని ఏ మేరకు బుజ్జగిస్తారో ఆశావాహులు అసమ్మతిరాగం వీడుతారా అనేది వేచి చూడాలి. బిసిలు గట్టి పట్టుదలతో ఈసారి ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో పోటీ చేసేలా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం వారికి ఏ మేరకు న్యాయం చేస్తుందో చూడాల్సి ందే. ఇదిలా ఉండగా బిజెపి అధిష్టానం మాత్రం పరిస్థితులను గమనిస్తూ ఎన్నికల్లో బిసిలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటుంది. బిసిలకు అండగా ఉంటామంటుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపి పదవులలో బిసిలకు ప్రాధాన్యత కల్పించింది. బిసిలకు అండగా ఉంటామని జరగబోయే శాసనసభ ఎన్నికల్లో 35 నుంచి 40 ఎమ్మెల్యే సీట్లు బిసిలకే కేటాయిస్తామని ఆ పార్టీ అధిష్టానం పేర్కొంటుంది. కేంద్రమంత్రులు రాష్ట్ర బిజెపి పార్టీ ఇన్‌చార్జి పార్టీ నాయకులు బిసి మంత్రం పాడుతున్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి పదవి కూడా బిసిలకే ఇస్తామని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ పదవుల్లో కూడా సముచిత ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొంటున్నారు. వెనుకబడిన వర్గాలు 85 శాతం మేరకు ఉన్నారు. వారందరిని ఆకర్షించేలా ఎన్నికల్లో సీట్లు కేటాయించి రాష్ట్రంలో అధికారాన్ని చేజెక్కించుకునేందుకు బిజెపి పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తుంది. అధికారంలోకి వచ్చిన తరువాత టికెట్లు ఆశించి భంగపడ్డ వారికి కార్పోరేషన్ పదవులు ఎంఎల్‌సి తదితర పదవులను కూడా ఇచ్చేందుకు బిజెపి అధిష్టానం నిర్ణయించింది. వెనుకబడిన వర్గాలపైనే రాజకీయ భవిష్యత్ ఆధారపడిందని గమనించిన బిజెపి వారిని ముందు వరుసలో నిలబెట్టేందుకు ప్రయత్నిస్తుంది. అంతేకాకుండా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు బిసిలను పట్టించుకోవడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్ణయించింది. ఇప్పటికే బిఆర్ఎస్‌లో బిసి అసమ్మతివాదులు ప్రాధాన్యత కల్పించలేదని గొడవలు చేస్తున్న సంగతి తెలిసిందే. పార్టీ అధిష్టానానికి విన్నవించారు. పలువురు అభ్యర్థులను మార్చాలంటూ, పలువురు బిసిలకు ప్రాధాన్యత కల్పించాలని విన్నవించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌లో కూడా బిసి నాయకులు ఇప్పటికీ పట్టు వదలని విక్రమార్కుల్లా అనుకున్న సీట్లు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. సదరు పరిస్థితులను గుర్తించిన బిజెపి బిసి నినాదాన్ని నెత్తినెత్తుకుంది. సీట్ల కేటాయింపులో వారికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే దిశగా పావులు కదుపుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు చర్యలు చేపట్టింది. మరో వైపు బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్క తాన ముక్కలేనంటూ బిజెపి నాయకులు ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ రకంగా కూడా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. రాజకీయంగా బిసిలను బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎదగనివ్వడం లేదని బిజెపి నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారు. వారి హక్కుల సాధనకు పోరు చేస్తున్న విషయాన్ని గుర్తించిన బిజెపి ఎన్నికల్లో సముచిత స్థానాన్ని కల్పించి వారిని ముందు వరుసలో నిలిపేలా కృషి చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఈసారి ఎన్నికల్లో ఏప పార్టీ అయినా బిసిలను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆ దిశగానే బిసి నాయకులు పావులు కదుపుతున్నారు.

# మోత్కూరు అభివృద్ధి పట్ల అజ్ఞానంతో కూడిన విమర్శలను మానుకోవాలి

–బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కూరెళ్ళ పరమేష్



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు అభివృద్ధి పట్ల ఎటువంటి అవగాహన లేకుండా చవకబారు, పసలేని విమర్శలు చేసి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తే నాయకులం అయిపోతామనే అపోహాలను వీడాలని కూరెళ్ళ పరమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారు అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ నిధులు గోల్‌మాల్ విషయం అందరికి తెలిసిన విషయమేనని, తెలియనివి ఇంకా ఎన్నో చేసిన కాంగ్రెస్ పార్టీ వాళ్లు అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే జనాలు నవ్వుతున్నారని, మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎంతటి అభివృద్ధి అయినా రాత్రికి రాత్రే జరుగుతుందని, విమర్శించే ముందు ఆలోచించాలని అన్నారు. మోత్కూరు మెయిన్ రోడ్డు ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి తాత్కాలికంగా బీటీ రోడ్డు వేస్తున్నారని, త్వరలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్డు వేస్తారని, సీసీ రోడ్డు వేసేటప్పుడు మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థతోనే రోడ్డు వేస్తారని, ఏదో జరుగుతుందని ప్రజలను భయబ్రాంతులకు గురి చేయవద్దని కోరారు. మినీ ట్యాంకు బండ్ విషయంలో కూడా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతి సారి ఇసుక విషయంలో బదనాం చేస్తున్నారని, బట్ట కాల్చి మీదేస్తున్నారని, ఇసుక అనేది ప్రభుత్వ పాలసీ ఈ ప్రభుత్వం మాత్రమే కాదు ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు కూడా దాదాపు ఇదే పాలసీని అనుసరించాయని, మా చిన్నతనంలోనే తిరుమలగిరి రూట్‌లో చాలా ఇసుక లారీలు నడిచేవని, తాటిపాముల ఏరులో ఇసుక లారీలు నింపడానికి మా బంధువులు కూలికి వెళ్ళేవారని, అయితే ఇప్పుడే ఏదో కొత్తగా ఇసుక లారీలు నడుస్తున్నాయని దానికి కారణం ప్రజాప్రతినిధులే అని బదనం చేయడం బాధాకరమని వాపోయారు. ఇకనైనా బదనం చేసే విమర్శలను మానుకోవాలని లేకుండా ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# హస్తం ..ఎరుపెక్కనుందా....?

మొదటి పేజీ తరువాయి

పొత్తుల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం మునుగోడు నియోజకవర్గం కమ్యూనిస్ట్‌లకు కట్టబెట్టనున్నారని బలంగా వినికిడి వినిపిస్తుంది. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ బలమైందని పేరు గాంచింది. అట్లాంటి కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌లతో కరచాలనంతో కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కార్యకర్తల పరిస్థితి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గ ంలో దివంగత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్ట్‌ల పొత్తులతో పండిన పొత్తుల వలన కమ్యూనిస్ట్‌లు 5సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌లు పొత్తు పెట్టుకొని సిపిఐ అభ్యర్థికి అవకాశం కల్పించినా సమీప ప్రత్యర్థిపై విజయం సాధించలేకపోయామని కనీసం రెండోస్థానంలో కూడా నిలబడలేకపోయిందని కాంగ్రెస్ కార్యకర్తలు మనోవేదన చెందారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో మునుగోడు నియోజకవర్గం నుండి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపొంది 2022లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రెండవసారి విజయం సాధించిన విషయం విదితమే. అప్పటి నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు అభివృద్ధే ధ్యేయంగా నిరంతర ం ప్రజల్లో ఉంటూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ అవసరం ఉన్నచోట నిధులు మంజూరు చేయించి అభివృద్ధిపథంలో ముందడుగు వేస్తూ మంత్రి జగదీష్‌రెడ్డి అండతో కెసిఆర్ ఆశీస్సులతో మూడవసారి బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాలని చూస్తున్నారు. మరోవైపు బిజెపి పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు గడ్డపై కమలం కరిష్మా చూపించే విధంగా వ్యూహాత్మక ప్లాన్‌లో మునిగిపోయారని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. ఇట్లాంటి సమయంలో కాం గ్రెస్ పార్టీ మునుగోడు కమ్యూ ్యనిస్ట్ అభ్యర్థులకు టికెట్ కేటాయిస్తే కలిసి వచ్చేనా... ఒకవేశ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టికెట్ కేటాయిస్తే కమ్యూనిస్ట్‌లు గెలుపునకు కృషి చేసేవారాని...? అసలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌ల పరిస్థితి ఎఆ ఉండబోతుందోనని కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. కమ్యూనిస్ట్‌లకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపునకు కృషి చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని పలువురు మండలకేంద్రంలో గుసగుసలాడుతున్నారు. ఏదైమైనా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు తథ్యమేనని కార ్యకర్తలు అతియోక్తిలో ఉన్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# దొంతిరి కౌసల్య మృతికి సిపిఐ శ్రేణుల సంతాపం



మోటకొండూర్ ప్రభాతవార్త:

మండలంలోని తేర్యాలలో సిపిఐ సీనియర్ నాయకులు దొంతిరి జోగిరెడ్డి సతీమణి దొంతిరి కౌసల్య గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడంతో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కుస్మని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి గాదేగాని, మానిక్యంలు ఆమె మృత దేహానికి సిపిఐ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ..తేర్యాలలో దొంతిరీ, జోగిరెడ్డి తన సతిమణి కౌసల్య గత 55సంవత్సరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో కీలకపాత్ర పోషించి గ్రామ శాఖ అభివృద్ధిపై ముందుండి నడిచారని, ఆమె గుండెపోటుతో మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరని లోటని తెలిపారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు బోళ్ల శ్రీనివాసు, సుబ్బురు, వెంకటేష్, గ్రామశాఖ కార్యదర్శి నల్ల, బిక్షం, బోంగు, బిక్షం మంకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భవన్ శిలాఫలకం లేకుండా శంకుస్థాపన చేయడం దౌర్భాగ్య పరిస్థితి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

హాలియాలో బంజారులకు ఏర్పాటు చేస్తున్న బంజారా భవన్ నిర్మాణానికి గోడమీద శిలాఫలకం లేకుండా ఎమ్మెల్యే నోముల భగత్ శంకుస్థాపన చేయడం దౌర్భాగ్య పరిస్థితి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయకులు అన్నారు. శుక్రవారం హాలియాలోని పాత ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంజారులకు స్థలం కేటాయించి బంజారా భవన్ కేటాయించడం సంతోషకరం కానీ బంజారులను అవమానించడం ఎంత వరకు కరెక్ట్ అని మండిపడ్డారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కోడ్ రాగానే గోడమీద శిలాఫలకం లేకుండా ఒక గుడ్డను కప్పి, ఏఒక్క బంజారా ప్రజాప్రతినిధులు, నాయకులు లేకుండా శంకుస్థాపన చేసి మోసం చేశారన్నారు. శంకుస్థాపన మరోసటి రోజు బంజారా టీఆర్ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి శిలాఫలకం దుండగులు దొంగిలించారని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనులు బీఆర్ఎస్‌ను ఓడగొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్,



ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పాండునాయక్, రమావత్ కృష్ణనాయక్, మేరావత్ మునినాయక్, రమావత్ నాగేందర్‌నాయక్, నారాయణనాయక్, వెంకట్ రాంనాయక్, లాలునాయక్, చిన్ననాయక్, అనిల్‌నాయక్, బద్రీనాయక్, కిషన్‌నాయక్, పాండునాయక్, బాలాజీనాయక్, రవినాయక్, బాలునాయక్, మునినాయక్, వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 13:**

తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా హాలియా, నిడమనూరు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని దివ్యశ్రీ రైస్‌ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన పేలపూడి బాలకృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్ తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణను నియమిస్తున్నట్లు ప్రకటించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని మిల్లర్లకు ఎప్పుట కప్పుడు సమాచారం అందజేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు , కార్యవర్గ



సభ్యులందరికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈసందర్భంగా బాలకృష్ణను రాష్ట్ర బాధ్యులు కర్నాటి రమేష్, రేపాల మధుసూదన్, జిల్లా బాధ్యులు చిట్టిపోలు యాదగిరి, సోమ నర్సయ్య, నాగభూషనం, గౌరు శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, మహేందర్, నారాయణ, ఇంద్రసేనారెడ్డి, సూర్యనారాయణ, హనుమంతు, కేశవరెడ్డి, వెంకన్న, శ్రావణ్‌కుమార్, వెంకటరమణ చౌదరి, సంతోష్‌రెడ్డి, విశ్వనాథం, ఈదయ్య, బుచ్చయ్య, సంతోష్ తదితరులు అభినందించారు.

# యాదవ సంఘం బలోపేతమే లక్ష్యం మన్నెం వేణు

**గరిడేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ నియోజకవర్గ యాదవ రాజ్యాధికార సాధన సమితి (వైఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శిగా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మన్నెం వేణు యాదవ్ ఎన్నికైనట్లు ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ శుక్రవారం ప్రకటించారు. ఈసందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ సంఘం బలోపేతానికి యాదవుల రాజ్యాధికారమే లక్ష్యం కృషి చేస్తానని తెలిపారు. తనని ఎంపిక చేసిన నాగార్జున యాదవ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో గడ్డం నారాయణ, జక్కుల నరేందర్, ఎల్లావుల శివశంకర్, పగిడి వీర నాగరాజు, జంగిలి నవీన్, మనె ్నం నవీన్, కోడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలు పోస్టు చేస్తే కఠిన చర్యలు

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



2023 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియా వాట్సప్, ఫేజ్‌బుక్, ట్విటర్‌లల్లో పలు సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ పార్టీలకు చెందిన వ్యక్తుల గురించి గానీ, పార్టీల గురించి గానీ రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. తప్పుడు సమాచారం పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# భువనగిరి కాంగ్రెస్ టికెట్ బిసిలకే కేటాయించాలి

**బీబీనగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను బిసి వర్గాలకే కేటాయింపు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురాలంటే ఖచ్చితంగా బీసీలకే పార్టీ టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నియొజవకర్గంలోని బిసీ నాయకులతో పాటు జిట్టా బాలక్రిష్ణారెడ్డి సైతం బీసీలకు టికెట్ కేటాయింపు చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఒకవేళ బీసీలకు ఇవ్వలేని పక్షంలో జిట్టా బాలక్రిష్ణారెడ్డికి టికెట్ కేటాయించాచాలని పార్టీకి కోరనున్నట్లు తెలిపారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బిసి నాయకులను దూరం చేసుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ స్టార్ క్యాంపెయిన్ కోమటిరెడ్డి వెంకటిరెడ్డి కాంగ్రెస్ టికెట్ బిసీలకు కేటాయించాలని కోరడంతో పార్టీ వీడి తిరిగి రెండు నెలల్లోనే కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చిన అనిల్‌కుమార్‌రెడ్డి ఒంటెద్దు పోకడతో పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి రాజకీయ



పరిపక్వత లేని వ్యక్తి అన్నారు. అనిల్ ప్రతికా ముఖంగా అధిష్టానం బీసీలకు టికెట్ కేటాయిస్తే తన పూర్తి మద్దతు ఉంటుందని ఎక్కడా తెలపడం లేదని, వెంటనే దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న భువనగిరిలో జరిగే బిసి గర్జన విజయభేరి సభతో బిసిలతో పాటు ఓసిలు పాల్గొని పార్టీ అధిష్టానానికి బిసి అభ్యర్థులకు పార్టీ టికెట్ కేటాయించాలని తెలుపనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డితోనే పోటీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సారి భువనగిరి నియోజవకర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. ఈ నెల 15న నిర్వహించే బిసి విజయభేరి సభ అనంతరం 17 నుంచి వలిగొండ మండలం నుంచి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకం వివరించు కుంటూ ప్రచారంలో వెల్లనున్నట్లు వారు తెలిపారు. జిట్టా బాలక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం బీసీలకు భువనగిరి టికెట్ కేటాయిస్తే తన సహకారం ఉంటుందని తెలిపారు. అని ్న వర్గాల మద్దతు బిసి గర్జన విజయభేరి సభలో ప్రకటించనున్నట్లు తెలిపారు. అధిష్టానం ఎవ్వరికి టికెట్ కేటాయించినా కలిసి కట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ది చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్‌కుమార్, వలిగొండ జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యుగేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రావు, బర్రె జహంగీర్, శ్రీనివాస్‌గౌడ్, ఈరపాక నరసింహ, ప్రదీప్, పోట్ళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలక్రిష్ణ, పంజాల వెంకటేశంగౌడ్, చింతల లక్ష్మీనారాయణ శర్మ, తదితరులున్నారు.

# ట్రినిటీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. భారీ బతుకమ్మను తయారు చేసి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొని ప్రారంభించగా వేడుకల్లో కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మీ బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, గాంధీ గ్లోబల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, పోలోజు శ్రీలత, మన్నె శివరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమ,నిబంధనలపై అవగాహన

**చిట్యాలరూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, దీంతో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి సూచించారు.చిట్యాల మండలంలోని చిన్నకాపర్తిలో ప్రజలు,యువత, నాయకులకు శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు స్వేచ్ఛావిత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని, అలా కాదని పోస్టులు పెడితే సంబంధిత వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, పీఎస్ చట్టంపై కౌన్సిలింగ్ ఇస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్,ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్‌లో



పోస్టులు చేసిన, షేర్ చేసినా తగిన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామానికి చెందిన దోసరి హాజిత ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలోకి వెళ్లింది. ఇంటి కిటికి వద్ద తాళం చెయ్యి ఉందని గమనించిన అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తాళం తీసి ఇంట్లో ఉన్న బంగారం అపహరించుకెళ్లారు. హాజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శ్రీనివాస్‌రెడ్డి నుంచి చోరీకి గురైన బంగారంను స్వాదీనం చేసుకుని అతడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

# సంతాపం తెలిపన ఎమ్మెల్యే

*నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన నడిగూడెంకు చెందిన దున్న గురువమ్మ మృతి చెందడంతో శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ సంతాపం తెలిపారు. ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, సుధాకర్, శ్రీను, రవి, జలీల్, బొల్లం శ్రీనివాస్, ధనయ్య, సైదులు, పాల్గొన్నారు.

# గాదగొని మహేష్ మృతి బాధాకరం

**-భీల్యా నాయక్**

*చింతపల్లి, ప్రభాతవార్త :*



చింతపల్లి మండల పరిధిలో గల గొడకోండ్ల గ్రామానికి చెందిన గాదగోని మహేష్ శుక్రవారం గుండెపోటుతో మరణించారన్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ వారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూభూతి తెలిపారు. వారి వెంట బాజపల్లి నిరంజన్ గౌడ్, సుమన్ నాయక్, చింతల మదార్, మేగుతాల దుర్గయ్య, గనగొని అశోక్, గడ్డం శేఖర్, వెంకటయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

**...కేసునమోదు**

*చండూరు,13అక్టోబర్,ప్రభాతవార్త:*

సాధారణ ఎన్నికల కోడ్‌లో భాగంగా శుక్రవారం ఎస్ఐ ఉప్పు సురేష్ చండూరు మండల పరిధిలోని బంగారుగడ్డ గ్రామంలో గల పల్లె లక్షకోటి కిరాణ దుకాణంలో తనిఖిలు చేయగా, ఎన్నికల నియమాలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తుండగా,సుమారు 23.450 లీటర్ల మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.మద్యాన్ని సీజ్ చేసి కేసునమెదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**గుర్రంపోడ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఫౌండేషన్ డైరక్టర్ మోర మధు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కేక్‌కట్ చేసి గడ్డంపల్లి రవీందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లి భవిష్యత్తులో రాజకీయపరంగా ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం యువజన నాయకులు నకినబోయిన సతీష్ ముదిరాజ్, నాగరాజు, జోగురమేష్, బోయపల్లి సైదులు గౌడ్, ముష్టిపల్లి లింగస్వామి, షేఖ్ భాటియా, అంజి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

*నాగార్జునసాగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబురాలు అని టిఎస్ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ మంగేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం డిఏవి హైస్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఈవి మంగేష్ కుమార్, యస్ఈ బి రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెన్‌కో చీఫ్ ఇంజనీర్ వి. మంగేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ అని ప్రకృతిలో లభించే రంగురంగు పువ్వులను సేకరించి గౌరిదేవిని పూజిస్తూ తెలంగాణలో మహిళలు గొప్పగా చేసుకునే పండుగ అని పేర్కొన్నారు. బతుకమ్మ పోటీల్లో విజేతగా నిలిచిన వారినిటిఎస్ జెన్‌కో సిఈ వి.మంగేష్ కుమార్ అభినందించారు. తదనంతరం రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి పిల్లలు, పెద్దలు అందరూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆనందంగా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెన్‌కో సిఈ వి.మంగేష్‌కుమార్, యస్.ఈ బి.రఘురాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్తజార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా విజయం కోసం పని చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని రాజ్యసభ సభ్యులు పార్టీ నకిరేకల్ ఎన్నికల ఇంచార్జి బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్టీ అధినేత సూచనల మేరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసి ఓట్లు అడగాలని అన్నారు. అభివృద్ధి చేశాం కాబట్టి ఓటు అగిగే హక్కు మనకు ఉన్నదని తెలిపారు. 40రోజులు పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజల్లోనే ఉండాలని సూచించారు. చేసిన అభివృద్ధిని అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలో బతుకమ్మ సంబరాలు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఉరుమడ్లలోని అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ న్వాడీ టీచర్, చిన్నారులు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. డీజే పాటలతో, కోలాటం ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గంట ధనమ్మ, ఆయా కరమైన లక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.




# పశువైద్య శిబిరం

*నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నారాయణపురం గ్రామం లో శుక్రవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత గర్భకోశ వ్యాధులు చికిత్సలు నిర్వహించారు. డిఎల్‌డిఒ ఈఒ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పశువైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 62 పశువులకు ఉచితంగా చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రవికుమార్, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు

*నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండలంలో పోలీసులు శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ ఏడు కొండలు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

*నడిగూడెం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



ఈ నెల 21న చెన్నకేశవపురంలో జరిగే బహుజన బతుకమ్మను విజయ వంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను శుక్రవారం తెలంగాణ రైతుకూలీ పోరాట సమితి పిడిఎస్‌యు(విజృంభణ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బెల్లి నాగరాజు మాటా డుతూ స్త్రీలపై జరిగిన అఘాయిత్యాలను ఎదురిస్తూ బహుజన బతుకమ్మను పూల కవాతుగా స్త్రీల కవాతుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ ప్రాధాన్య తను తెలియచేశారు. బహుజన బతుకమ్మ ఉత్సవమే కాదు ఉద్యమం అంటూ చెన్నకేశవాపురంలో కార్యక్రమం నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి నాయకులు గురువయ్య, లింగయ్య, నర్సయ్య, నాగయ్య, విజయ్, తదితరుల

# రామగుండం సీటును ఐఎన్‌టియుసికి కేటాయించాలని డిమాండ్

**- ఉదయ్‌పూర్ తీర్మాణాన్ని అమలులోకి తేవాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ టికెట్‌ను ఐఎన్‌టియుసి కార్మిక సంఘానికి కేటాయించాలని ఐఎన్‌టియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నాయకులు గుమ్మడి కుమారస్వామి, ఎస్.నర్సింహ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, ధర్మపురి, కచ్చకాయల సదానందం, ఎట్టెం క్రిష్ణ తదితరులు మాటా డారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌కార్గే నేతృత్వంలో ఐఎన్‌టియుసి ప్రాబల్యం కలిగిన చోట ఆయా వర్గాలకు సీట్లు కేటాయించాలని తీర్మాణించారని, ఆ తీర్మాణం ప్రకారం సింగరేణి కాలరీస్‌లో ప్రాబల్యం కలిగిన ఐఎన్‌టియుసికి సీటు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఉదయ్‌పూర్‌లో రాజ్య సభలో గానీ, కౌన్సెల్‌లో గానీ, లోక్ సభ, అసెంబ్లీలకు సీట్లు కేటాయించాలన్న తీర్మాణాన్ని నాయకులు అమలులోకి తేవడం లేదని వారు విమర్శించారు. ఇలాంటి పరిణామాలు జరిగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు.

# సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అండర్ గ్రౌండ్‌లో పని చేసే టెక్నిషియన్స్, ఇఅండ్ఎం సూపర్ వైజర్స్, మైనింగ్ స్టాఫ్, ఓపెన్ కాస్టలలో పని చేసే ఇపి ఆపరేటర్లు మెడికల్ అన్‌ఫిట్ అయితే సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్‌తో నాయకులు ధర్నా నిర్వహించి, యాజమాన్యానికి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే అండర్ గ్రౌండ్‌లో పని చేసే టెక్నిషియన్స్, ఇఅండ్ఎం సూపర్ వైజర్స్, మైనింగ్ స్టాఫ్, ఓపెన్ కాస్టలలో పని చేసే ఇపి ఆపరేటర్లకు న్యాయం చేయాలని, లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, గౌతం గోవర్ధన్, శ్యాంసన్, సాంబ శివ రావు, బొట్ల సంపత్, మామిడి మహేందర్, సెగ్గెం శంకర్, బొంతల రాజు, రాజసాగర్, పూసాల సంపత్, అల్లి



రమేష్, టి.కనకయ్య, కె.కుమారస్వామి, భార్గవ్, పండిట్ బాబు తదితరులున్నారు.

# బిజెపి నుంచి ఎవరూ పోలేదు

**- జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన బిజెపి నాయకుడు సొమారపు సత్యనారాయణ పార్టీకి రాజీనామా చేయడంతో పార్టీ ఖాళీ అయిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ స్పష్టం చేశారు. ఆయన ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సొమారపు సత్యనారాయణతో వచ్చిన వారు మాత్రమే మళ్లీ ఆయనతో పోయారని, బిజెపికి చెందిన సీనియర్ కార్యకర్తలు కానీ, మరెవరూ కూడా పార్టీ నుంచి బయటకు వెళ్లలేదని ఆయన తెలిపారు. ఇటీవల నరేంద్ర మోడీ విశ్వ కర్మ కులాలకు ప్రకటించిన ప్రత్యేక లోన్ ప్రకటించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సింగరేణి సంస్థను ఎలాంటి ప్రైవేట్ పరం కాకుండా మరింత అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, గాండ్ల ధర్మపురి, మామిడి రాజేష్, రాచకొండ కోటేశ్వర్లు, బూడిద రమేష్, మామిడి సంపత్, చింతకాని చంద్రశేఖర్, బూడిద సురేష్ తదితరులున్నారు.

# చందుర్తి బీట్ ఆఫీసర్‌గా రాజశేఖర్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి బీట్ ఆఫీసర్‌గా చేకూటి రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టా రు. మరిమడ్ల బీట్ ఆఫీసర్‌గా పని చేసి న రాజశేఖర్‌ను చం దుర్తికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చే యగా, బాధ్యతలు చేపట్టారు. చందుర్తి ఇన్‌ఛార్జి బీట్ ఆఫీసర్‌గా ఉన్న బాల కృష్ణ స్థానంలో రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ అక్రమ కలప రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. అక్రమ కలప రవాణా చేస్తే సమాచారం అందించాలని అన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లను వెంటనే పరిష్కరించాలని టిబిజికెఎస్ ఆర్జీ 3, ఎపిఎ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య డిమాండ్ చేశారు. ఓసిపి 1 ఫిట్ సెక్రటరీ వేగళం మల్లయ్య ఆధ్వర్యంలో ఈ మేరకు గురువారం ఆయన ఓసిపి 1 సైట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, ఇపి ఆపరేటర్లు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఆర్జీ 3 డివిజన్‌లో సి గ్రేడ్ పూర్తి టైం అయిపోయి సంవత్సరమైనా కూడా ప్రమోషన్ ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, ఇతర డివిజన్లలో ఇచ్చారని, ఈ డివిజన్‌లోనే మాకు అన్యాయం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి యాజమాన్యంను ఒప్పించి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆకర్యక్రమంలో నాయకులు నరవెడ్డి రవీందర్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జగదీష్, కొండల్ రెడ్డి, స్వామి, రాపల్లి వేణు, వెగ్గే రవీందర్, విజేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇబ్రహీం, సురేష్, ఆకునూరి బాలంకూస్ తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మార్త రాజమల్లు, నీరటి అశోక్‌లు ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దేవాకర్, సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, వార్డు మెంబర్లు తాండ్ర నర్సమ్మ మధూకర్, బోగం మల్లీశ్వరీ శ్రీను, సోమిడి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నిమ్మతి రమేష్, ఉపాధ్యక్షులు మేరుగు రమేష్, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ గట్టు రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, గ్రామ యూత్ అధ్యక్షుడు కలవేన సంతోష్, ఓడ్నాల రవి, దామ మల్లేష్ తదితరులున్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్**

చందుర్తి, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఈ పథకంపై యువతకు అవగాహన కల్పించారు. చందుర్తి, మల్యాల గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ యోజన పథకానికి దరఖాస్తులు చేయించి, ప్రజలకు ఆ పథకం పట్ల అవగాహన కల్పించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మహేష్‌ను సన్మానించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి మల్యాల నాయకులు పత్తిపాక శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా పరామర్శించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పేరుక నాగరాజు, లోకోజు సతీష్, పొంచెట్టి అంజయ్య తదితరులున్నారు.

# సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని సరస్వతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి ఆట పాటలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లపై రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్‌లో ఇంటింటి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్, ఇన్‌ఛార్జి అనుమ రాములు ఆధ్వర్యంలో శుక్ర వారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె.అక్బర్ అలీ ప్రజలకు కాంగ్రెస్ గ్యా రెంటీలపై అవగాహన కల్పించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, సీనియర్ నాయకుడు ఐరేటి సంపత్ రెడ్డి, బిసి సెల్ అధ్య క్షులు తిరుపతి, పోగుల వీరారెడ్డి, మెరుగు రాజేశం, ఊదరి నరేష్, మహే ష్, అనిత, సిగిరి సమ్మయ్య, శంకర్, కిరణ్, సంతోష్ తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి






**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

జిల్లాలో వానాకాలంలో సాగైన వరి ధాన్యనీ కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్ లో వానాకాలం 2023-24 ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 213 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అందులో ఐకెపి ద్వారా 91, పిఎసిఎస్ ల ద్వారా 116, వ్యవసాయ శాఖ ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వము జారీ చేసిన జీవో 26 ద్వారా విధివిధానాల రూపొందించినందున, ఆయా నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. గ్రేడ్ ఏ ధాన్యానికి 2203 రూపాయలు, కామన్ గ్రేడ్ కు 2183 రూపాయలు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో 20 నుండి 30 టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు తెచ్చే ధాన్యాన్ని భూమిపై ప్లాస్టిక్ కవర్లు పరిచి దానిపై వడ్లను కుప్పలుగా పోయించా లన్నారు. అవసరమైన వేయింగ్, మాయిశ్చరైజ్ మిషన్లను మార్కెటింగ్ అధికారులు వెంటనే సమకూర్చాలన్నారు. అంతేగాక ట్యాబ్ లను కూడా అందించి కొనుగోలు కేంద్రాలను ట్యాగింగ్ చేయాలన్నారు. ఓడ్లను పూర్తిగా మాయిశ్చరైజ్ వచ్చినాకనే తూకం వేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పనలో భాగంగా తడకలు, తాటాకులతో ఎండ నుండి వాన నుండి రక్షణగా తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేగాక మహిలా రైతుల కోసం తాత్కాలిక టాయిలెట్లను తడకలు లేదా తాటకులతో ఏర్పాటు చేయాలన్నారు. హమాలీల కొరత లేకుండా ముందే వారితో మాట్లాడాలన్నారు. ఓడ్లను కాంటా వేసాక విధిగా రైతులకు రసీదులు అందజేయాలన్నారు. అదే విధంగా ట్రక్ షీట్లను తయారు చేయాలన్నారు. సంబంధిత రిజిస్టర్లో నమోదు చేయించాలన్నారు. కాంటా కాగానే లారీ కాంట్రాక్టర్లకు సమాచారం ఇచ్చి వెంటవెంటనే ధాన్యాన్ని మిల్లర్లకు పంపించాలన్నారు.ఎవరిపేరు మీద అయితే ట్రక్ షిట్లో నమోదు చేస్తే వారికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మాత్రమే నమోదు చేయాలన్నారు. చెల్లింపుల సమయంలో సాంకేతిక లోపాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐకేపీలు, పిఎసిఎస్ లు సబ్ సెంటర్లు నిర్వహించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. బయోమెట్రిక్, ఓటిపి విధానం ద్వారా మరింత పారదర్శకంగా ఆన్లైన్ ద్వారా రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రంలో విధిగా సిబ్బంది అందుబాటులో ఉండి రైతులకు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బంది కొరత ఉన్న ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ డిఎం నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, డి సి ఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ కాలిందిని, మార్కెటింగ్ ఆఫీసర్, ఆర్టీవో పాల్గొన్నారు.

# టిబి పరీక్షలను చేయాలి : జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



జిల్లాలో టీబీ టెస్టు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ డాక్టర్లను కోరారు.శుక్రవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలో కూలీల అడ్డాకు సంబంధించిన లేబర్ అడ్డా లోని కార్మికులకు, హమాలి వర్కర్లకు, తదితరులకు టీబీ టెస్టులు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో డెలివరీల కోసం డాక్టర్లు ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఆసుపత్రుల నిర్వహణలో భాగంగా రిపేర్లు ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు . ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య చికిత్సలు కొంత మెరుగు అయిన ఖఊఅ డాక్టర్లను అభి నందించారు. ఇంకా వెనుకబడిన ఖఊఅ డాక్టర్లకు మెరుగు పరుచుకోవాలని అవసరమైతే స్థానిక సిడిపిఓ, ఎంపీడీవోల సహకారం తీసుకోవాలన్నారు. డెంగ్యూ టెస్టులు, ఫీవర్ టెస్టులు విధిగా అన్ని ఆసుపత్రిలో నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40% కంటే ఎక్కువ అంగవైకల్యము, దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అందులో భాగంగా ఖఊఅ డాక్టర్లు సిడిపివోలు, అంగన్వాడీల ద్వారా వారిని గుర్తించాలన్నారు. నడవలేని స్థితిలో మంచం నుండి లేవలేనివారు అదేవిధంగా కోవిడ్ పేషెంట్లుగా గుర్తించిన వారికి ఎన్నికల అధికారులు ఫామ్ 12(ఆ) అందజేస్తారని తెలి పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీఎం అండ్ హెచ్ ఓ డా.కొండల్‌రావు, జెడ్పి సి.ఇ.ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సరిహద్దుల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్

*అడవిదేవులపల్లి,దామరచర్ల,అక్టోబర్ 13, ప్రభాతవార్త*

ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిలో భాగంగా సరిహద్దుల వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల అధికారులు తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లాలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు.దామరచర్ల మండలం వాడ పల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద, నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.అడవిదేవులపల్లి తహశీల్దార్ కార్యాలయం ను తనిఖీచేశారు.మండలంలో పోలింగ్ బూత్‌ల గురించి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట అర్.డి. ఓ చెన్నయ్య,డి.ఎస్.పి.పి.వెంకటగిరి తదితరులు ఉన్నారు.



నల్లగొండ వార్త

## సౌమ్య విద్యామందిర్‌లో బతుకమ్మ సంబురాలు

*చిట్యాలరూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పూల పండగ బతుకమ్మ సంబురాలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చప్పట్లతో లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో విద్యార్థులు హోరెత్తించారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినీలు ఒకచోట బతుకమ్మ పాటలకు కోలాటం, దాండియా నృత్యాలు చేయడం ఆహూతులను ఆకట్టుకుంది. ఈసందర్భంగా పాఠశాల బాధ్యులు బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అంది పుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. బతుకమ్మ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి

*చిట్యాలరూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



బూత్‌స్థాయిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కొలను వెంకటేష్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, ఆరెగూడం, పెద్దకాపర్తి, వెలిమినేడు, బొంగోనిచెర్వు గ్రామాలలో బూత్ కమిటీలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచకొండ కిష్టయ్య, మర్ల రాంరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, సర్పంచులు మర్రి జలెందర్ రెడ్డి, ఈసం బాబు, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, దేవాలయ చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచులు బాతరాజు రవీందర్, మంకాళి మచ్చేందర్, రైబస మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, యువజన మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చింతకింది వెంకటేష్, నాయకులు అరూరి స్వామి, ముద్దసాని రమణారెడ్డి, అరూరి శ్రీశైలం, జినుకల ప్రభాకర్, గుండె రమేష్, తిరుమలయ్య, యాకారి నరేందర్, బండారు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటును అడగాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రాజ్యసభ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్,జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల సహకారంతో చిట్యాల మున్సిపాలిటీకి రూ.30కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికలలో పార్టీ నాయకులు చిన్నచిన్న అభిప్రాయ బేధాలు ఉంటే వాటిని మరచి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు ఒకటే జెండాగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను రైతుబంధు రైతు భీమా, దళిత బంధు, బిసిబంధు తదితర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు మనం చేసిన పనుల గురించి వివరిస్తే విజయం మనదేనని ఈ పనిని పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గాలి మాటలు అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్‌కూరెళ్ళ లింగస్వామి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్యగౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పందిరి గీత, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, మెండే సైదులు, దాసరి నరసింహ, బొర్రా రెడ్డి, గుండెబోయిన సైదులు, పోలేపల్లి సత్యనారాయణ, చిత్రగంటి ప్రవీణ్, జోగు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ



**చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
చిట్యాలలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరగనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆలయ చైర్మన్ శీల సత్యనారాయణ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 15వ తేది ఆదివారం నుండి 23వ తేది సోమవారం వరకు అమ్మవారి నవరాత్రోత్సవములు జరుగుతాయని తెలిపారు. ప్రతిరోజు కుంకుమార్చన నిర్వహించబడుతుందని, 17వ తేది మంగళవారం 108 రకముల ప్రసాదాలతో అమ్మవారికి నివేదన, 19వ తేది గురువారం 108 చీరలతో అమ్మవారికి అలంకరణ, 20వ తేది శుక్రవారం రోజున బాల బాలికలచే సరస్వతి పూజ పుస్తకాలు,పెన్నుల పంపిణీ, 22వ తేది ఆదివారం దుర్గా హోమము, సద్దుల బతుకమ్మ, రథోత్సవము జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బుద్ద విమల కృష్ణమూర్తి గంజి వెంకటేశం, సాయిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు చేర్చాలి



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచినటువంటి ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు చేర్చాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బెండల పహాడ్ గ్రామంలో తొడుసు వీరయ్య, కందాల వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ఎన్నికకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. పార్టీబలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేసి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామ కమిటి గౌరవ అధ్యక్షునిగా తొడుసు వీరయ్య, అధ్యక్షు నిగా లొడంగి శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా బండారు ప్రతాప్ రెడ్డి, ప్ర.కార్యదర్శి జిల్లాల శ్రీనివాస్ రడెడ్డి, కార్యదర్శి వంగాల యాదయ్య, కోశాధికారి గోలి జాన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తీగల మల్లారెడ్డి, సామ రఘుపతి రెడ్డి, యూత్ అధ్యక్షునిగా కొనతం రాంరెడ్డి, ఉపాధ్యక్షునిగా కందాల సాయి చరణ్ రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, నకిరేకంటి సతీష్, బొప్పని జానీ, పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సహకారంతో ఎల్ఓసి అందజేత

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని జువ్విగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వర్లబావి గ్రామానికి చెందిన చింత పద్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం నిమిత్తం భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సంప్రదించగా ఆయన రూ. 2,00,000/- ఎల్ఓసిని మంజూరు చేయించి హైద్రాబాదులోని ఆయన కార్యాలయంలో పద్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చింత నర్సింహ్మా, గద్దపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అరుణ కుమారికి ఎంజియు డాక్టరేట్ ప్రధానం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**
మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర అధ్యాపకురాలు సహ-ఆచార్యులు ఎం.వసంత పర్యవేక్షణలో "గ్రీన్ సిథసిస్ ఆఫ్ మెటల్ నానో పార్టికల్స్ ఆండ్ దేర్ అప్లికేషన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ రెమిడి యేషన్ " అనే అంశంపై పరిశోధించి తన పరిశోధనను సమర్పించి నందుకు గాను విశ్వ విద్యాలయ ఉపకుల పతి ఆచార్య గోపాల్ రెడ్డి చేతుల మీదుగా హైద్రాబాదులోని మాతృశ్రీ ఇంజ నీరింగ్ కళాశాల అధ్యాపకురాలు అరుణ కుమారి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. వృక్ష ఆధారిత సూక్ష్మ లోహ పదార్థాల తయారీ పర్యావరణ హితంగానూ, అతి తక్కువ వ్యయంతో , అధిక ఉత్పత్తికి అన్ని అవకాశాలు ఉన్నట్లు, సే ంద్రీయ కాలుష్య కారకాలను తగ్గించడంలో బయో మెడికల్ అప్లికేషన్‌లలో జీవ సంశ్లేషణ తయారు చేయబడిన పెరాక్సిడేస్ నానోపార్టికల్ అనుకరణ గుణం కారణంగా గ్లూకోజ్‌ను నిర్ధారిస్తుంది,



కరోసివ్ మరియు యాంటి కరోజివ్ లూబ్రికెంట్ల తయారీ వల్ల పర్యావరణానికి గణనీయమైన మేలు ఒనగూడుతుందని, తయారీ రంగానికి ఈ పరిశోధన ఉపయోగపడనుందని పర్యవేక్షకురాలు వివరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ సమాజానికి హితమైన మరిన్ని పరిశోధనలు అవసరం అన్నారు.





# ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**కేతేపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఎంపిడివో కృష్ణారెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్ధుమారయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో చనిపోయినటువంటి కూలీలకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని 200 రోజులు పని దినాళాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌవుగోని నాగయ్య, బొజ్జహరిప్రసాద్, బట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణంలో ఉన్న గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిట్యాల కనకదుర్గమ్మ ఆలయం నుంచి బారీ బతుకమ్మతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరక్టర్లు జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి, ఏఓ పోల గోవర్ధన్‌లు ఉన్నారు.

# పలువురికి చిరుమర్తి పరామర్శ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**
ఇటీవలి హృదయ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్న నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వడ్డెగోని నర్సింహ్మా గౌడ్ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శుక్రవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నైబాయి గ్రామ ఉపసర్పంచ్ సోమ బుచ్చిరెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంవద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని చిరుమర్తి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నైబాయి గ్రామానికి చెందిన జక్కలి యాదయ్య అనారోగ్యంతో మతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలి అవినీతి ఆరోపణలపై విచారణ

-నిజాలు నిగ్గుతేల్చి నివేదిక అందజేస్తాం

- అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.బి.వెంకటేశం



మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో సీటు కోసం రూ.35వేలు లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై శుక్రవారం రాష్ట్ర గురుకుల ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌నికోలస్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ(అకాడమిక్) జి.బి.వెంకటేశం, నల్లగొండ ఆర్‌సిఓ లక్ష్మయ్యలు పాఠశాలలో విచారణ చేపట్టారు. అడవిదేవులపల్లి మండలం ముల్కచర్ల గ్రామానికి చెందిన కరెంటోత్ స్వామి కుమార్తె అక్షరకు 5వ తరగతిలో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గురుకుల బాలికల పాఠశాలలో సీటు కేటాయించగా దూరం కావడంతో బదిలీపై మిర్యాలగూడ గురుకుల పాఠశాలలో సీటు ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. సీటు ఇచ్చేందుకు రూ.35వేలు లంచంగా ఇవ్వాలంటూ ప్రిన్సిపల్ శారద తరుపున మ్యాథ్స్ టీచర్ పుష్ప మధ్యవర్తిగా వ్యవహరిస్తూ ఒకే సారి డబ్బులు ఇవ్వాలంటూ స్వామిని డిమాండ్ చేయడంతో అతడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. పత్రికల్లో వార్త కథనాలు రావడంతో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోపణలు వ్యక్తం చేసిన బాధితుడు కరెంటోత్ స్వామి నుండి రాతపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. కార్యాలయంలోని గత కొన్నేళ్లుగా ఉన్న రికార్డులను పూర్తిగా పరిశీలించారు. ఈ ఆరోపణలపై టీచర్ పుష్ప, ప్రిన్సిపల్ శారదలను పూర్తిగా విచారించి వారి నుండి రాతపూర్వకంగా సంజాయిషీ తీసుకున్నారు. వీటిన్నంటిని నివేదికగా తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. తప్పు చేసినా వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనంటూ వెంకటేశం తెలిపారు.

లంచం అడిగిన ప్రిన్సిపల్, టీచర్‌ను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

గురుకుల సీటు బదిలీ కోసం బాలిక తండ్రిని లంచం డిమాండ్ చేసిన మిర్యాలగూడ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారద, టీచర్ పుష్పలను సస్పెండ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నరేష్, ఖమ్ముంపాటి శంకర్‌లు విచారణకు వచ్చిన అసిస్టెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, ఆర్‌సిఓ లక్ష్మయ్యలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్‌కాల్ రికార్డింగ్ ఆధారాలు, విచారణలో తేలిన అవకతవకలు, గతంలో ఉన్న ఆరోపణలపై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముదావత్ జగన్‌నాయక్, కుర్రా సైదానాయక్, వీరన్న, శ్రీకాంత్,మహేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లెను మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు నియోజకవర్గ సీనియర్ సిటిజెన్ సెల్ అధ్యక్షులు దాపాల్యాయి భాస్కర్ రావు.ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఎంఏ తెలుగులో గోల్డ్ మెడల్ సాధించిన స్వాతి




గవర్నర్ తమిళసై చేతులమీదుగా గోల్డ్‌మెడల్ స్వీకరణ

మోత్కూరు, ప్రభాతవార్త : మండలంలోని కొండగడప గ్రామానికి చెందిన దొండ స్వాతి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు పూర్తి చేసి జనరల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై చేతులమీదుగా గోల్ మెడల్ అందుకుంది. స్వామి 10వ తరగతి వరకు పాటిమట్ల ఉన్నత పాఠశాలలో చదివింది. దీంతో ఆమె గ్రామపెద్దలు, మోత్కూరు మండల ప్రముఖులు స్వాతికు అభినందనలు తెలియజేశారు. మోత్కూరు మండలానికే వన్నె తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషిచేయాలి



కోదాడ రూరల్ ప్రభాతవార్త : స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి కోదాడ నియోజకవర్గ మంసిసి, యస్ యస్ టి, యఫ్ యస్ టి, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోవు 50రోజులు అధికారులు ఎటువంటి రాజకీయ వత్తిళ్లకు లోను అవకుండా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం 24గంటలు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రచారమాధ్యమాలతో పాటు బ్యాంకు ఖాతాలపై ప్రత్యేక నిఘా పెట్టమన్నారు. 80సంవత్సరాలు పైబడిన వారు పిడబ్ల్యూ ఓటర్లకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వారు పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేమని ముందస్తుగా అట్టివారు 12డి ఫామ్ కొరకు నామినేషన్లకు 5రోజుల ముందు బూత్ లెవెల్ ఎన్నికల అధికారులకు తెలియజేయాలని, అట్టి వారికి పోస్టల్ బ్యాలెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ..పోలీస్ శాఖ వారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దుల్లో అక్రమంగా మద్యం, డబ్బు రవాణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

-అదనపు కలెక్టర్ భాస్కరరావు




భువనగిరి ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలతో తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై వ్యవసాయ అధికారులు, ప్యాక్స్ సెంటర్ల కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన పరచాలని, ప్రతిరోజు వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాల సర్టిఫికెట్లు నిర్వాహకులకు ఇవ్వాలని ఆదేశించారు. తేమ 17 శాతానికి తక్కువ ఉండాలని, మట్టి పెల్లలు 1 శాతం, పొల్లు 1 శాతం, రంగు మారిన చెడిపోయిన ధాన్యం 5 శాతం, గట్టిపడని తాలు 3 శాతం, ఇతర ధాన్యాలు 6 శాతం మించకుండా ఉండేలా రైతులను అవగాహన పరచాలని తెలిపారు. కేంద్రాల వద్ద రైతుల ధాన్యాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్స్ నిర్వాహకులకు ఇవ్వాలని తెలిపారు. గతంలో ఓటిపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, ప్రతిరోజు బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్ట్ సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తామని, ఐకేపీ, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమ్మయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, రవాణా శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం గ్రామంలో 11 మంది బైండోవర్



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట సీఐ యం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గతంలో ఎన్నికల సమయం, దసరా పండుగలలో జరిగిన కేసుల నేపథ్యంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని యాదగిరిగుట్ట తహసిల్దార్ సమక్షంలో 11 మందిని యాదగిరిగుట్ట పోలీసులు బైండోవర్ చేశారు. అలాగే గ్రామంలో మద్యం అమ్మకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఎవరైనా ఇట్టి బైండోవరిని ఉల్లంఘించినచో చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రాబోయే ఎన్నిలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సీఐ యం.రమేష్ మరియు ఎస్సై రమేష్‌లు గురువారం గ్రామంలోని యువకులకు తెలియజేశారు.

# నజరానా అందేనా?



- మూడు నెలల్లో ముగుస్తున్నా పంచాయతీల గడువు
- ప్రోత్సాహక నిధులు రాక పాలకవర్గాల నారాజ్
- రావాల్సిన నిధులు రూ.59.25 కోట్లు
- ఉమ్మడి జిల్లాలో 237 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

**గుండాల ప్రభాతవార్త :** ఏకగ్రీవ గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు ఎదురు చూపులే మిగిలాయి. ప్రోత్సాహక నిధులు అభివృద్ధికి దోహదపడుతాయని భావించి గత ఎన్నికల్లో గ్రామపంచాయతీ పాలక వర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఆ ఊసే లేకపోవడంతో నిరాశే మిగిలింది. మూడు నెలలు గడిస్తే పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసిపోనుంది. ఏకగ్రీవం చేసుకున్న పాలకవర్గాలు తమ హయాంలో కొంత పనులు చేసే అవకాశం కూడా కోల్పోయామని నారాజ్ అవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసిన ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లుగా గడిచిపోనున్నాయి. యాదాద్రి జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీల్లోని సర్పంచులు, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామనే ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోకవర్గ అభివృద్ధి నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదలవుతాయని ఏకగ్రీవ పంచాయతీ పాలకవర్గాలు దాదాపు మూడు నెలలు తక్కువ ఐదేళ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నాయి. పంచాయతీల నిధులు సరిపోక నిర్వహన వ్యయంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ కానుండడంతో సర్పంచులకు కొంత ఊరట కలగనుంది. శాసనసభ ఎన్నికల సమయంలోనైనా ప్రోత్సాహక నిధులు విడుదల అవుతాయనే ఆశ మాత్రం ఏకగ్రీవ సర్పంచుల్లో మిగిలి ఉంది. యాదాద్రి జిల్లాలో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలు 63 ఉన్నాయి. వీటికి ప్రోత్సాహక నిధులు రావాల్సి ఉంది. గతంలో ప్రోత్సాహం కింద ప్రభుత్వం రూ.7లక్షలు అందజేస్తే దీనిని అదనంగా ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిధుల కేటాయింపులు కొంత మేరకు ఆశాజనకంగా ఉన్నా రూ.10లక్షల ప్రోత్సాహం కోసం ఎదురు చూడక తప్పడం లేదు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల నుంచి భారీగా నిధులను విడుదయ చేయించారు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు, రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిల చెల్లింపులతోపాటు స్థానిక అభివృద్ధి సనులకు మాత్రం సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారని బిల్లుఉ రాకపోవడంతో సర్పంచులు ఆందోళనలు చేశారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేస్తే రెండు నెలల్లో పనులు చేసిన వాళ్లమవుతామని సర్పంచులు భావిస్తున్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా జండగే హనుమంతు కొండిబా

### అధికారుల ఘన స్వాగతం.. పదవి బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



**భువనగిరి ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సమదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన ఛాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్‌కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.



## ఎన్నికల కోడ్‌పై అవగాహన సదస్సు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

2023 సాధారణ ఎన్నికల కోడ్ అమలు అయిన నేపథ్యంలో ప్రజలు చేపట్టవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నార్కట్‌పల్లి సిఐ, ఎస్సై సైదాబాదులు నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల నియమావళి అమలు నేపథ్యంలో ఎక్కడా కూడా రాజకీయ పరంగా ఒక వ్యక్తిని గానీ పార్టీని దూషించడం కానీ, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం కానీ చట్టరిత్యా నేరమని వివరించారు.అదేవిధంగా సామాజిక మాధ్యమాలయిన వాట్సాప్, ఫేస్‌బుక్,ట్విట్టర్ మరియు ఇతర సామాజిక మాధ్యమాలలో కూడా ఎటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు కానీ, ఏదో ఒకరికి అనుకూలంగా కానీ వ్యతిరేకంగా కానీ ఎటువంటి వ్యాఖ్యలు, పోస్టులు పెట్టినా ఆయా గ్రూపుల అడ్మిన్‌లను, పోస్టు చేసినవారిపైనా కేసునమోదు చేసి శిక్షలు విధిస్తారు కాబట్టి అడ్మిన్‌లు జాగ్రత్తగా ఉండి అటువంటి వ్యక్తులకు ముందుగానే ఈ విషయాన్ని తెలపాలని అవసమైతే వారిని కట్టడి చేయాలని సూచించారు.ముఖ్యంగా యువత తమ గ్రామంలోని ప్రజలకు ఓటు యెక్క ఆవశ్యకత, దాని యొక్క విలువలను వివరిస్తూ డబ్బు మద్యం



వంటి వాటికి ప్రభావితులై ఓటును అమ్ముకోకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని కోరారు.గ్రామాలలో ఎక్కడా కూడా మద్యం అమ్మడం నిషేధమని ఎక్కడైనా అమ్మినట్లుగా సమాచారం అందితే కఠినమైన చర్యలు తప్పవని వివరించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల నిబంధనల అమలు

### -ఇంచార్జి కలెక్టర్ వీరారెడ్డి



**గుండాల ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గుండాల మండలంలోని 260, 261, 262 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చాయన్నారు. ఎన్ ఫోర్స్‌మెంట్, ఎన్నికల కోడ్‌ను జిల్లా యంత్రాంగమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సంబంధించి ఎన్నికల శిక్షణ ఇచ్చామని, కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్, టీములు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తోందని, ఓటరు ఎపిక్ కార్డులు పోస్టు ఆఫీసుల ద్వారా పంపిణీ చేస్తామని, సోషల్ మీడియాపై పర్యవేక్షణ ఉంటుందని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు, కౌటింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ జలకుమారి, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఇఓఆర్డి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అరుదైన అవార్డుల పంట




**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి మరో 2 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు బ్యాంకు చైర్మన్ కర్నాటి సుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 12వ తేదీన గోవాలో జరిగిన జాతీయ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో రూ.750కోట్ల డిపాజిట్ల సైజులో పోచంపల్లిబ్యాంకు 2 జాతీయ అవార్డులు గెలుపొందిందని, అవి బెస్ట్ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, బెస్ట్ ఈ పెయిమెంట్స్ ఇంటివేటివ్ అవార్డులని ప్రకటించారు. ఈ అవార్డులను రిజర్వ్ బ్యాంకు మాజీ ఛీఫ్ జనరల్‌మేనేజర్ రత్నాకర్ దేవ్లే చేతులమీదుగా చైర్మన్ అండ్ పాలక మండలి అందుకున్నట్లు తెలియజేశారు. మొత్తంగా 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంకు 5 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు ఈ అవార్డులు గెలుపొందుటకు ముఖ్య కారణం ఖాతాదారులు బ్యాంకుపై కనపరిచిన విశ్వాసం, సిబ్బంది నిబద్ధతో పనిచేయడం వలన సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ నెల 18వ తేదీన ఎల్.బీ.నగర్ పట్టణంలో నవంబర్ మాసంలో హయత్‌నగర్ పట్టణంలో బ్యాంకు నూతన శాఖలు ప్రారంభించనున్నట్లు, వచ్చే సంవత్సరంలో మరిన్ని శాఖలు నెలకొల్పుతామని తెలియజేశారు. ఈ అవార్డులను బ్యాంకు చైర్మన్, సీఈవోలతో పాటు వైస్ చైర్మన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్ సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిన్న కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు అందుకున్నారు. బ్యాంకు ఈ విధంగా ప్రతి సంవత్సరం అవార్డులను గెలుపొందడం పట్ల బ్యాంకు వివిధ శాఖల ఖాతాదారులు, వాటాదారులు బ్యాంకు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

*ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ప్రజల కోసం రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాయని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో గొలనుకొండ గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు ఆలేరు మండల ప్రదాన కార్యదర్శి మాటూరి రవి గౌడ్ బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని, అనంతరం బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద వచ్చేవి మహిళలకు ఒకరకమైన వరాలు అవి, అందులో గ్యాస్ కేవలం 500 రూపాయలకే ప్రతి నెల కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, అలాగే రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు. రైతుబంధు ప్రస్తుతం 10వేల రూపాయల నుంచి 15300 రూపాయలకు పెంచాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి పది లక్షల రూపాయల ఎడ్యూకేషన్ లోక్ సౌకర్యం కల్పిస్తుందని, ఆరోగ్యశ్రీ పథకం



కూడా పది లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే పెండింగ్‌లో ఉన్న 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మాజీ ఎంపీటీసీ జైన్, కర్రే అజయ్, పర్రే రమేష్, ఆంజనేయులు, జెన్నే సిద్దులు, వల్లపు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విజేత డిగ్రీకళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని విజేతడిగ్రీకళాశాలలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబించేలా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినిలు ఆటపాటలతో బతుకమ్మకు నీరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా విజేత డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ తెద్ల ధనుంజయ మాట్లాడుతూ ప్రపంచం సుఖకాంతులతో వర్ధిలాలని దీవించమ్మా అంటూ పార్వతీదేవి ప్రతిరూపంగా భావించే బతుకమ్మను వేడుకున్నారు. తెలంగాణలో ప్రతి ఇంటివాకిలి పూలతో నిండుతుంది. తంగెడు పూలు అయుర్వేదానికి ప్రతీక చెరువుగట్ల మీద కట్ల పూలు గునుగు పూలు వరుసగా పేర్చి ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమవుతుందన్నారు. అనంతరం బతుకమ్మ



పేర్చిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రిన్సిపల్ ధనుంజయ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, హరికృష్ణ, శ్రీనివాసాచారి, నాగయ్య, రాజారాం, జ్యోతి, సంధ్య, స్వప్న, రజిత, ప్రవీణ్, మహేష్, యాదగిరి, సంతోష్, వెంకట్, శ్రీనివాస్‌చారి, సాదియా తదితరులు పాల్గొన్నారు.

# ప్లెక్సీలు, గోడరాతలు వెంటనే తొలగించాలి

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

ఎన్నికల షెడ్యూల్ ఈనెల 9న ప్రకటించిన నాటి నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ప్రకటించిన ఎన్నికల అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా ప్లెక్సీలు, గోడరాతలు తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అరోపించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గోడరాతలు, ప్లెక్సీలు ఉన్నప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా రూ.50వేలు తీసుక వెళ్లితే పట్టుకుంటున్నారని, ఎన్నికల అధికారులు ప్లెక్సీలు, గోడరాతలపై ప్రత్యేక దృష్టి సారించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



నీరుకంటి నారాయణ, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు జానపాటి రవి, కందుల నర్సింహ్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పొలిశెట్టి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ఎడి రవికి ఘన సన్మానం

*మిర్యాలగూడ క్రైం, అగస్టు 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ డివిజన్ విద్యుత్‌శాఖ కార్యాలయానికి ఎడిగా నూతన బాధ్యతలు స్వీకరించిన కోడిరెక్క రవిని శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావుల అధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఎడిగా పధోన్నతిపై వచ్చిన రవి గతంలో మండల ఎఇగా బాధ్యతలు నిర్వహించిన విషయం విధితమే. కాగా ఈ ప్రాంతంపై రవికి పూర్తిగా అవగాహన కలిగియున్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్దుల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వశాఖల్లోకంటే విద్యుత్‌శాఖ ఎంతో శ్రమతో కూడిందని, అయినప్పటికీ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. పేదలైన ఎస్‌సి



కులాలకు ఉచితంగా 300 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ కవిగాయకులు రావిరాల అంజయ్య, డివిజన్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కోడిరెక్క రాజేందర్‌కుమార్, రాష్ట్ర నాయకులు మడుపు సైదులు, గుడిపాటి శ్రీరాములు, పేరపాక కృష్ణ, ద్దెద వెంకటరత్నం, జెట్టి దాస్, నామ చంద్రయ్య, పేరం దాసు, వల్లంపట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీగా సాయిశ్రీనివాస్ ఎంపిక

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

జిల్లా ట్రస్మా అర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణంలోని డౌహిల్‌హైస్కూల్ కరస్పాండెంట్ పోలగాని సాయిశ్రీనివాస్ ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల ఎన్నికలు నిర్వహించగా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాంమోహన్, జనరల్ సెక్రటరీగా రవీందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయిశ్రీనివాస్‌ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగాల నిరఒజన్‌రెడ్డి, మిర్యాలగూడ అధ్యక్షులు కుందూరు శ్యామ్‌సుందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కందాల శ్రీనివాసాచారి, వరప్రసాద్, శ్రీకాంత్, ఒరుగంటి శ్యామ్‌సుందర్, మహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






## ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న గ్యార నరేష్

*ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన గ్యార నరేష్ వైయస్సార్ తెలంగాణ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థిగా శుక్రవారం రోజున హైదరాబాద్‌లో లోటస్ ఫండ్ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చమరగీతం పాడాలని ప్రశ్నించే గొంతుకాను అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షులు కరకాల రమేస్, వెంకటేష్, సిద్దు, జనార్దన్, సందీప్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పచ్చిపాల రామకృష్ణయాదవ్ ప్రతిపాదన

*మునగాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్‌లో జరిగిన బీసీ విద్యార్థి యువజన నిరుద్యోగ ఆత్మీయ సమ్మేళనంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సబలో కోదాడ నియోజకవర్గ ఆరు మండలాలకు చెందిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు యువత పాల్గొని రాబోయే శాసనసభ ఎన్నికల్లో బలహీనవర్గాల గొంతుకగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించినట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో రామకృష్ణయాదవ్ విద్యార్థి నిరుద్యోగ బలహీనవర్గాల సమస్యలపై పోరాడుతూ ఎటువంటి లాబా పేక్ష లేకుండా నిరంతరం బలహీనవర్గాల వారికి సామాజిక సేవ చేస్తూ ఉన్నారని నియోజకవర్గంలో విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు రామకృష్ణయాదవ్‌కు మద్దతు తెలపాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పచ్చిపాల రామకృష్ణయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో గొంతు ఎత్తడానికి తాను విద్యార్థి సంఘాల నాయకులు నిరుద్యోగుల కోరిక మేరకు కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అబ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు. త్వరలో గడపగడపకు తిరిగి బలహీన వర్గాల వారికి ప్రతినిధిగా ఉంటానని ప్రతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బాష్యం వంశీయాదవ్, బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి మాగంటి వీరేందర్, మునగాల మండల బీసీ యువజన అద్యక్షులు నరేష్‌చారి, విద్యార్థి నాయకులు అలవాల నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి అర్థిక సహాయం

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



బి-పార్మాసి సీటు సంపాదించి ఫీజు చెల్లించలేక ఇబ్బ ందిపడుతున్న మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పేద విద్యార్థి కోడి శివరాంకు శుక్రవారం బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ రూ.26వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. దాతల సహకారంతో చదువును పూర్తి చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్టూనిస్ట్ వడ్డేపల్లి వెంకటేష్, రిటైర్డ్ ఉద్యోగి లక్ష్మినారాయణ, చిట్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపుకు కృషి చేయాలి

**మోతె, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
రానున్న శాసనసభ ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యేగా మరోసారి బొల్లం మల్లయ్యయాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులుయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘువాపురం గ్రామంలో శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు మండల అద్యక్షులు శీలం సైదులుయాదవ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బూత్ కమిటీ, వార్డు కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా శీలం సైదులుయాదవ్ మాట్లాడుతూ బూత్ కమిటీ, వార్డు కమిటీ సభ్యులు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే చేసిన పనులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల పార్టీ ఉపాద్యక్షులు కారింగుల



శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ మద్దిమదుసుదన్‌రెడ్డి, సర్పంచ్ గుండాల గంగులు, గ్రామశాఖ అద్యక్షులు నిమ్మల ఎల్లారెడ్డి, కారింగుల సత్యనారాయణగౌడ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మోతె, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గోపతండ, నేరడవాయి, తుమ్మగూడెం, నరసింహాపురం, రంగాపురం తండా, రావికుంట తండా, కూడలి, సర్వారం, గోల్ తండా, అప్పనగూడెం, రాయిపహాడ్, తదితర గ్రామల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తుందని, ఈ విషయం నియోజకవర్గంలోని ప్రజలకు వివరించాలన్నారు. నిత్యం కాంగ్రెస్ కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏం చేయబోతుందో తెలపాలని, అదేవిధంగా బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను, అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలన్నారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, ఆయా గ్రామాల గ్రామశాఖ అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**రామన్నపేట, అక్టోబరు13 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ రహత్‌ఖానం బతుకమ్మలకు పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకయే ఈ బతుకమ్మ పర్వదినమని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆటాపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కన్వీనర్ కారిగ అనిత, సుంకర రమాదేవి, అద్యాపకులు రమాదేవి, సరిత, ఇందిర, శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, బెల్లి యాదయ్య, యాదగిరి, కిషన్, మధు, బాలనర్సింహ, మక్లా శ్రీకాంత్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరెందర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్



జె.వి.ఎస్ మణి తదితరులు పాల్గొన్నారు. శ్రీ హింధూ విద్యాస ంస్థల్లో ప్రిన్స్‌పాల్ పనకంటి భాస్కర్‌రావు, వైస్ ప్రిన్స్‌పాల్ బండారు శ్రీదేవి, అద్యాపకులు వి.దేవేందర్‌రావు, నోముల శ్రీనివాస్, లింగస్వామి, గంటోజు శ్రీనివాస్, మాధవి, సుజాత, సునీల్ పాల్గొన్నారు

## మల్లాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కర్రే బీరు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల రాజు, యువజన విభాగ అధ్యక్షులుగా ఉచేంతల రమేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీకాంత్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు సభ్యులు ఏకపక్ష నిర్ణయం తీసుకోగా మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య , మండల కమిటీ సభ్యులు మీట్ట వెంకటయ్య, చోల్లెరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, పల్లేపాటి బాలయ్య, ఉప సర్పంచుల ఫోరం కన్వీనర్ రేపాక స్వామి, కసాన్ శ్రీనివాస్, ఎన్నికైన వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటే రమేష్, దుద్దుల రాజు, చల్లూరి రామస్వామి, దేవరుప్పల నరేందర్, సీనియర్ నాయకులు కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, శిక నర్సింహులు, వేముల మాధవరెడ్డి, గిరెడ్డి, కర్రె చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, భాస్కర్, కృష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లో సదుపాయాలను పరిశీలించిన అధికారి

**రామన్నపేట, అక్టోబరు13 ప్రభాతవార్త**



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నకిరెకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అదికారిగా వ్యవహించనున్న ఐ.ఏ.ఎస్ అధికారి శ్రీపాటిల్ హేమంత్‌కేశవ్ శుక్రవారం మండలంలో పర్యటించారు. ఇంద్రపాలగరంలోని పోలింగ్ స్టేషన్ బిల్డింగ్‌ను సందర్శించి అందులో లైట్లు, టాయిలెట్స్, ఫ్యాన్లు ఇతర కనీస సౌకర్యాలను పరిశీలించారు. స్ధానికంగా ఉన్న ప్రజలతో వారు మాట్లాడుతూ ఓటు హక్కును కలిగిఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం మండల సరిహద్దులను పరిశీలించారు. వారి వెంట తహసీల్దారు లాల్‌బహదూర్, ఎం.పి.డి.వో జలేంధర్‌రెడ్డి, కార్యదర్శి రసూల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సూర్యాపేట వార్త

## పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**




ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందిస్తున్న పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, మేనేజర్ ఎం. కిషన్ కోరారు. అనంతారం గ్రామానికి చెందిన మెండు సైదిరెడ్డి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందగా ఆయన తల్లి మెండు జయమ్మకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును పోచంపల్లి బ్యాంకు ద్వారా అందించగా పంపిణీ చేసి మాట్లాడారు. కస్టమర్లకు పోచంపల్లి బ్యాంకు సేవలకు గాను జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అవార్డును పొందడం జరిగిందని తెలిపారు. తమ బ్యాంకు డిపాజిట్ దార్లకు అత్యాధిక వడ్డీని చెల్లిస్తున్నట్లు, వ్యవసాయదారులకు, చేతివృత్తుల వారికి, వ్యాపారస్తులకు అతి తక్కువ వడ్డీకే వారి అవసరాల మేర రుణసదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది టీ. క్రాంతి, కే మల్లికార్జున్, బి. కవిత, వి. శృతి, జి. సైదులు, జి. నీరజ్‌కుమార్, హిందూకుమార్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సునీతకు రుణపడి ఉంటాం


**ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో డయాల్సిస్ చికిత్స పొందుతున్న రోగులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటారని బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం సెక్రటరీ జనరల్ వస్పరి శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున స్తానిక చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిదులతో డయాలసిస్ సెంటర్ భవనం నిర్మించి జైన్ ట్రస్ట్ వారి సహకారంతో ఆలేరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌తో కిడ్నీ వ్యాదిగ్రస్తులకు ఎంతో మంది కుటుంబాలకు మేలుజరుగుతుందని తెలిపారు. ఒక్కో కుటుంబానికి నెలకు దాదాపు 50 వేల రూ, ఆదా అవుతుందని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సునీతను మూడవసారి హ్యాట్రిక్ విజయంతో గెలుపొందుతారని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

## చింతకింది వెంకటేష్ సేవలు చిరస్మరణీయం

**ఆలేరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**



చేనేత సహకార సంఘం అద్యక్షులు చింతకింది వెంకటేష్ సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బాలస్వామి అన్నారు. శుక్రవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక చేనేత సహకార సంఘం కార్యాలయంలో మూడవ వర్ధంతి సభ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, న్యూడెమోక్రసీ నాయకులు రాచకొండ జనార్దన్, కల్లెపు అడివయ్యా, మామిడాల బిక్షపతి, సంఘం నాయకులు రామారుషి, పత్రిక విలేకరులు దాసి శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపి పార్టీకి షాక్ మీద షాక్ తగులుతుంది. నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల అన్ని గ్రామాల నుండి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ తనుకోజు అశోక్, గ్రామ యూత్ నాయకులు ఉదయ్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు కొడపాక రాములు, వేముల దశరథ, మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి నరేష్, దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ యూత్ అధ్యక్షులు అరే శేఖర్ ముదిరాజ్ విరితో పాటు 150మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి తదినంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని, ఆలేరు నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలవబోతున్నామని, టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ఎన్ని ప్రలోబాలు పెట్టినా జనం వారిని నమ్మె పరిస్థితిలో లేరని గడిచిన 10సంవత్సరాల కాలంలో దొంగ హామీలతో కాలం వెలదీసారని, రాష్ట్ర ప్రజలకు అన్నీ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అవుతుందని, పార్టీ కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక కార్యకర్తలను సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గూడపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ, కోమరి శెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను, దేవురుప్పల మల్లేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవురుప్పుల ఐలయ్య, సెక్రటరీ గుంటి మల్లేష్, పాలసంగం చైర్మన్ బాలకృష్ణ, వాసుదేవ్ రెడ్డి, గొప్ప కొండల్ రెడ్డి యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించిన పోలీసులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాలను పోలీసులకు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ రవికుమార్ మాట్లాడుతూ..తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాల్లో డబ్బులు సరఫరాను, శాంతి భద్రతల దృశ్య ఇట్టి తనీఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపి కె శివరాం రెడ్డి, సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై రాఘవేందర్ గౌడ్, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

వలిగొండ, ప్రభాతవార్త ::

అభివృద్ధి పేరుతో సీఎం కేసిఆర్ రాష్ట్రాన్ని అవినీతిలో, అప్పుల్లో నెంబర్ వన్ గా చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి ముసుగులో రాష్ట్ర సంపదను కల్వకుంట్ల కుటుంబ సభ్యులకు ధారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో, బీజేపీ మండల అధ్యక్షుడు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేళ్లలో సీఎం కేసిఆర్ అసమర్థత, అవినీతి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులను వెనకేసుకున్న కేసీఆర్, ఉద్యోగాల భర్తీ చేయకుండా తన కుటుంబ సభ్యులకు మాత్రం రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. భువనగిరిలో కాషాయ జెండా ఎగరడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేయాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ గ్రౌండ్ లెవల్‌లో గట్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉంది అని అన్నారు. బీజేపి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ..భువనగిరి నియోజకవర్గంలో బిజెపి



గెలవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం పతకాలు వివరించాలని అన్నారు. ప్రతి ఇంటిలో కేంద్రం నుండి అందే పతకాల్లో ఎదో ఒకటి పథకం అందుతుంది అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ది కోసం కోట్ల రూపాయలు కేంద్రం నుండి అందుతున్నాయని అన్నారు. ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన్, వుజ్వల పతకాలు ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, సిఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్ర శేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఎల్‌బి నగర్ ప్రభారి ఆసిరెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శీలోజు శ్రీరాములు, భద్మ శ్రీనివాస్, కసతల అశోక్‌రెడ్డి, బందరపు రాములు, స్థానిక ఉప సర్పంచ్ మైసోల్లు మత్స్యగిరి, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్, రెగూరి అమరేందర్, బుంగమట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన అతహర్

భువనగిరి ప్రభాతవార్త:

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భువనగిరి పార్టీ టికెట్ కోసం ఆ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఇంచార్జి అతహర్ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలను కలిసి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలకుపైగా భువనగిరిలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి బరిలో ప్రజా గొంతుకగా నిలిచి ప్రజల ఆశీర్వాదంతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



# భువనగిరి అసెంబ్లీ బరిలో టీడీపీ

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం కోఆర్డినేటర్ మన్నే సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా కుందారపు కృష్ణమాచారి కో కన్వీనర్లుగా మన్నె సంజీవరావు, శ్రీనివాస్ గుప్త అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిపి 36 మందితో కమిటీని ఎన్నుకున్నారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భోనగిరి నుండి టిడిపి అభ్యర్ధిని బరిలోకి దింపాలని సమోసా నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవవ్, బీబీ నగర్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు



నరసింహ, వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు నవీన్, పోచంపల్లి టౌన్ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఆరెపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో సిపిఐ కార్యవర్గ సమావేశం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 15వ, తారీఖు రాజాపేటలో చౌరస్తాలో గల రైస్ మిల్లులో కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశమునకు ముఖ్య నాయకులుగా జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య హాజరవుతారన్నారు. ఈ సమావేశం ప్రాధాన్యతను గుర్తించి మండలంలో గల అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యవర్గ సభ్యులు హాజరు కాగలరని మండల కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజ హేమలత మండల సహాయ కార్యదర్శి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసా పన్నాల చంద్రశేఖర్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, భరోసా కల్పించారు. మండల పరిధిలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన సీసా రాజాలు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పన్నాల అన్నారు. మల్లారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆనంతుల పాండురంగా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సీసా, సత్యనారాయణ గౌడ్, చెక్క, శేఖర్, క్రాంతి కుమార్, చెక్క నరేష్, నమిలే బాబు, నమిలే సందిప్, చెక్క క్రాంతి, మండల నాయకులు సీసా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో బీర్ల ఐలయ్య సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరులో అనారోగ్యంతో మరణించిన గుమ్ముల నరసయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి కుటుంబానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలన్న మనోధైర్యాన్ని చెప్పారు. ఆయన దహకారంతో కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ భీమగాని బాలు గౌడ్. మాజీ వార్డ్ నెంబర్ మునిగడప కనకయ్య, మిల్క్ సెంటర్ చైర్మన్ ఉచ్చంతల భూపాల్, శాఖ నవీన్, ఎనరేష్, మనీ, మల్లేశం, కరుణాకర్, రాజు, ప్రవీణ్, శేఖర్, గుజ్జుక ఉపేందర్, గ్యార రాములు, శ్రీకాంత్, శ్రీకాంత్, ప్రభాకం రాము, పల్లెపాటి నవీన్, సిదారపు భరత్, పల్లెపాటి ప్రవీణ్, గుంటి నవీన్, మహేష్, పోతరాజు మల్లేశం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసి ఇంచార్జ్ తిప్పన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ఇంఛార్ జ్గా బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం నియమించిన మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్‌చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెలే య్ శానంపూడి సైదిరెడ్డిని కలిశారు. ఎన్నికల ఇంఛార్ జ్గా నియమించబడిన తిప్పన విజయసింహారెడ్డి గతంలో మిర్యాలగూడ శాసనసభ్యుడిగా ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడిగా పని చేశారు. సీనియర్ నాయకునిగా అనుభవం ఉన్న తిప్పన విజయసింహారెడ్డి నియమించడం వలన నవంబర్‌లో జరిగే శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారీ ట్తో ఇక్కడ ఉన్న కాం గ్రెస్ దిగ్గజం ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఓడించాలనే వ్యూహంతోనే ఆయనను నియమించినట్లు తెలిసింది. గతంలో కాంగ్రెస్ ఎర్టీలో పని చేసిన తిప్పన విజయసింహారెడ్డిని నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులను, బూత్ కమిటీలను సమన్వయపరిచి ఈసారి హుజూర్‌నగర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి



సైదిరెడ్డిని మరోసారి ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో ఆపార్టీ సీనియర్ నాయకుడైన తిప్పన విజయసింహారెడ్డిని నియమించింది. ఎమ్మెల్యేని కలిసిన సందర్భంలో ఆయన వెంట హుజూర్‌నగర్ జడ్‌పిటిసికొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి తదితరులున్నారు.

# హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్ సేవలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*

హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్ సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. శు క్రవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో హరిత విప్లవ పితామహుడు డా.స్వామినాధన్ సంస మ్రరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వ్యవ సాయ కార్మిక రైతుసంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ ఉత్పత్తులు, అధిక దిగుబడులు సాధించడం కోసం అలాగే భారతదేశంలో పేద ప్రజల ఆకలిని తీర్చడం కోసం ఎన్నో సంస్కరణలు వ్యవసాయరంగంలో తీసుకు రావడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. బెంగాల్‌లో కరువు సందర్భంగా వేలాది మంది చనిపోగా చలించి పోయిన స్వామినాధన్ డాక్టర్ చదవాలనే తన ఆశను వదిలి వ్యవసాయ విద్యను అభ్యసించి నాణ్యమైన వంగడాలను రూపొందించడానికి కృషి చేశారన్నారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ దిగుబడి ఉత్పత్తిని సాధించడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ సమావేశంలో పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. సమావేశంలో కౌలు



రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు ల క్ష్మయ్య, రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, జక్కుల మల్లయ య్, పొనుగుపాటి వాసుదేవరావు, మేకల నాగేశ్వరరావు, ఎల్లావుల రాములు, దుగ్గి బ్రహ్మం, కాకి అజయ్, అంకతి అప్పయ్య, పాలకూరి బాబు, గిన్‌రెడ్డి వెంకటరెడ్డి, పాశం రామరాజు, జక్కుల రమేష్, విద్యాసాగర్, భిక్షంనాయక్, బంటు సైదులు, మేకల కనకారావు, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలను నిరసిస్తూ రోడ్డెక్కిన రైతన్నలు

*త్రిపురారం,13అక్టోబర్,ప్రభాతవార్త:*

అప్రకటిత విద్యుత్ కోతలతో పొట్టదశలో పంటలు ఎండి పోతున్నాయంటూ శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు.అనంతరం రైతులు అనుముల శ్యాంసుందర్‌రెడ్డి,అనుముల వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ త్రిపురారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని బెజ్జికల్, సత్యనారాయణపురం ఫీడర్ పరిధిలో వందల ఎకరాలలో పంటలు ప్రస్తుతం పొట్టదశలో ఉన్నాయని,తరచూ విద్యుత్ కోతలు విధించడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని అన్నారు.పంటలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని అన్నారు. రైతులు చేపట్టిన రాస్తారోకోతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.దీంతో ఏఎస్ఐ సత్తు రామయ్య తన సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని విద్యుత్ ఏఈకి రవీందర్‌రెడ్డికి వివరించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఆయన నిరంతరాయంగా 14గంటలు విద్యుత్ సరఫరా ఇస్తానని హామి



ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నావిరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు సతీష్‌రెడ్డి, నాగిరెడ్డి ,నాగరాజు, జానకిరాంరెడ్డి,శ్రీను, సైదులు, తదితరులు ఉన్నారు.

# ప్రజల ఆకాంక్షల అమలులో భారాస విఫలం

*త్రిపురారం,13అక్టోబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజలు బంగారు భవిష్యత్తు కొరకు సమిష్టి సుదీర్ఘ పోరాటాల త్యాగాలతో కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో భారాస ప్రభుత్వం విఫలం అయ్యిందని బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుదాకర్ అన్నారు. ఎంసిపిఐయు సాగర్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐయు అభ్యర్థి కాశి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంనుండి హాలియా వరకు భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.నజీర్, వస్కుల మట్టయ్యలతో కలిసి వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న మన దేశ వ్యవస్థకు కేంద్ర పాలకులు మనువాద సిద్ధాంతాన్ని సమూల మార్పులు చేసి కల్పించిన పౌర హక్కులను, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించడంలో వాపపక్ష,పజ్రా తంత్ర పార్టీలు ఏకం కావలన్నారు. రాష్ట్రంలో ఆధునిక దొరల పాలన సాగుతుందన్నారు. ప్రజా ధనాన్ని కొల్లగొట్టి నియంత పాలన చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా




కార్యదర్శి వస్కుల సైదమ్మ,ఎంసిపిఏయు , బిఎల్ఎఫ్ నాయకులు గోపి,మోహన్ నాయక్, కిరణ్,భరత్ జ్యోతి,విశాలాంధ్ర, ఆశీర్వాదం, వీరయ్య, మౌనిక ,సుకన్య,తదితరులు ఉన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు వైతేపా నాయకులు, జెవిఆర్ అభిమానులు మొత్తం 40 కుటుంబాలు శుక్రవారం జల్లేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడి డ్ మాట్లాడుతూ పార్టీ లో చేరుతున్న ప్రతి ఒక 2రికి అభివృద్ధిలో, సంక్షేమంలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో ఇళ్లు కోల్పోయిన కాలువ కట్టల నిర్వాసితులకు బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫణిగిరిగట్టు వద్ద డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో వైఎస్సార్ టిపిజిల్లా మహిళ అధ్యక్షురాలు మర్రి యశోద, మండలపార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు నారంశెట్టి వెంకటమ్మ, సత య్, నూకపంగు కవిత, అశోక్, సక్కుబాయి, మహేష్, శెట్టి భాగ్యమ్మ, కస్తూరి, లావణ్య, రజిని, స్వాతి, భద్రయ్య, బుజ జ్మ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం

*త్రిపురారం,13అక్టోబర్,ప్రభాతవార్త:*



బిజెపి నాయకత్వంలోని నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై పార్టీ సాగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే పానుగోతే రవికుమార్ నాయక్ శుక్రవారం మండలంలోని మాటూర్, హర్జ్యతండా,రూప్ల తండా తదితర గ్రామాలలో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుఏతూ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉందన్నారు.ఆయుష్మాన్ భారత్,900కోట్ల వ్యయంతో గిరిజన యూనివర్సిటీ, ఉజ్వల్ పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణి, స్వచ్ఛ భారత్ కింద మరుగుదోడ్లు నిర్మాణం,ఉపాధి హామి పథకం కింద అంతర్గత రహదారులు, సిసిరోడ్ల నిర్మాణం ,ఎల్ఈడిలైట్లు,ఉచిత టీకా తదితర ఎన్నో సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నందున ప్రతి కార్యకర్త ఇంటింటికి ఈ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవాస భారతీయులు కొంపల్లి శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి మేదరి సైదులు, రామకృష్ణ, కిరణ్ ,గోవింద్, తదితరులు ఉన్నారు.

# జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

*నిడమనూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



యాచారం మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కంచి పాపయ్య, శివాలయ కమిటీ మాజీ చైర్మన్ బైరోజు రాజయ్య, కుంచం ఎల్లయ్యలు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి హైద్రాబాద్ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంకతి వెంకటరమణ, మేరెడ్డి వెంకట్రావ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, చేకూరు వంశీ, మేరెడ్డి వివేక్, ముప్పారం మత్స్య సహకార సంఘం చైర్మన్ కోట్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులను ఖరారు చేయని కాంగ్రెస్, బీజేపీ

**-త్వరగా ప్రకటించాలని కేడర్ డిమాండ్**

**-ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఆందోళన**

**-ప్రచార వ్యూహంలో నిమగ్నమైన బీఆర్ఎస్**

*గుండాల ప్రభాతవార్త:*

ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో టికెట్ ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా ప్రచార వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే హడావుడిగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ పనులన్నీ పూర్తి కావాలంటే ఓట్లు తమకే వేయాలని ప్రచారం చేసేందుకకు సమాయత్తం అవుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా అభ్యర్థుల లిస్ట్ విడుదల జాప్యంపై అయోమయానికి గురవుతున్నారు. అ భ్యర్థులను త్వరగా ప్రకటిస్తే ప్రచారంలో దూ సుకుపోవచ్చుని భా విస్తున్నారు. ఎ న్నికల కోడ్ కూ యడంతో రాజకీయ నాయకుల జోక్యానికి ఇక సెలవు పడింది. ఇదిలా ఉంటే ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతున్న అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో కార్యకర్తల్లో తీవ్ర గందరగోళం తలెత్తుతుంది. ఒకవైపు అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను సుమారుగా నెల రోజుల క్రితమే ప్రకటించడంతో బరిలో ఉం డాల్సి న అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుని ప్రజల్లో మమేకమై గ్రామాల్లో తిరుగుతున్నారు. అదే విపక్ష పార్టీల చెందిన అభ్యర్థులను నేటికీ ఖరారు చేయకపోవడంతో ఆయా పార్టీల కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. బీజేపీ పార్టీ నుండి కాసం వెంకటేశ్వర్లు, సుధగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు పోటీ పడుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యనే కొనసాగే వాతావరణం ప్రస్తుతం కనిపిస్తుంది. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న బీఆర్ఎస్ చేరికలపై దృష్టి సారించి కార్యకర్తల్లో నయా జోష్ నింపే దాంట్లో ఆపార్టీ నేతుల నిమగ్నమైయ్యారు. గత ఆరు నెలలుగా ఆలేరు నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నేతలతో పాటు క్రియాశీల పాత్ర పోషించే కార్యకర్తలను, నేతలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా నియోజకర్గం పరిధిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకుంటున్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**

**చల్మెడ లక్ష్మీనర్సింహ రావు**

*వేములవాడ, ప్రభాతవార్త.*

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామానికి గ్రామానికి మధ్య, బూత్ బూత్‌కి మధ్య పోటీ ఉంటుందే తప్ప, బిఆర్ఎస్ పార్టీకి, ఇతర పార్టీలతో ఎలాంటి పోటీ లేదని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు స్పష్టం చేశారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో కోనరావుపేట మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అధ్యక్షతన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహా రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది బంగారు తెలంగాణాగా మారాలంటే మూడోసారి సిఎం కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాల్సి న అవసరం ఉందని అన్నారు. సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ సహకారంతో ఇప్పటికే కోనరావుపేట మండలంలోని చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఈ మధ్యే సుద్దాల మంగళ్లపల్లి రోడ్డు నిర్మాణం కోసం వారం రోజుల్లోనే రూ.కోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మల్కపేట రిజర్వాయర్‌తో 3టిఎంసిల నీళ్ల తీసుకు వచ్చి, కోనరావుపేట మండలాన్ని త్వరలోనే సస్యశ్యామలం చేయడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందుతాయని, మిగతా పార్టీలవి కళ్ళబొల్లి మాటలు, గ్యారెంటీ, వారెంటీ లేని పథకాలని ఎద్దేవ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మల్కపేట బిడ్డగా, సేవ చేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో మూడేళ్లలోపు కోనరావుపేట మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపిపి చంద్రయ్య గౌడ్, వైస్‌ఎంపిపి సుమలత శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గోపు పర్శ రాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీపై సమగ్ర విచారణ జరుపాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

గంభీరావుపేట మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీపై అధికారుల చేత సమగ్ర విచారణ జరిపించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో తప్పు చేసిన వారికి శిక్షపడాల్సి ందేనన్నారు. ఎన్నికల కోడు వస్తే నిరుపేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు ఆలస్యం జరిగి లాభం జరుగదమోనని కొన్ని పొరపాట్లు జరిగితే జరిగి ఉండవచ్చునన్నారు. మూడు రోజుల క్రితం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అనర్హులు వెళ్లి అక్రమంగా ఉంటున్నారని విన్నవించడం జరుగుతుందన్నారు. ఇటీవల పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కొంత మంది అనర్హులకు కేటాయించారని వస్తున్న ఫిర్యాదుల మేరకు అడీషనల్ కలెక్టర్ లేదా, ఆర్డీవో స్థాయి అధికారులతో విచారణ జరిపి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంలో కోరారు. మంత్రి కెటిఆర్ నియోజకవర్గంలో ఏ తప్పు జరుగలేదని జిల్లా య ంత్రాంగం నివృతి చే యా ల న్నారు. అభివృద్ధి ఓర్వలేని కొంత మంది ఆరోపణలు చే స్తున్నారని మం డిప డ్డా రు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పం పిణీలో పూర్తిస్థాయి విచారణ జరు గాల్సి న అవసరముందన్నారు. ఇండ్ల కేటాయింపులో ఎవ్వరైన ప్రత్యక్షంగా లేదా, పరోక్షంగా అవకతవకలకు పా ల్పడినట్లయితే ఏ స్థాయి వ్యక్తయిన నాతో సహా విచారణ జరిపి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పూర్తిస్థాయి విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.



# జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీగా ఎమ్మెల్సీ ఎల్.రమణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ ఎమ్మెల్సీ ఎల్.రమణ జగిత్యాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకుపోవాలని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బైరి రవి నియామకం

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన బైరి రవి ని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు నియమించారు. ఈ సందర్భంగా బైరి రవి మాట్లాడుతూ.... జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నన్ను నియమించిన విజయ రమణారావుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ముత్తారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొలిపాక శంకర్

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొలిపాక శంకర్‌ను నియమిస్తూ ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కొలిపాక శంకర్ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ఈ పదవీని అప్పగించినట్లు తెలిపారు. తనను నియమించినందుకు ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, నాయకులు ఇటిక్యాల రమేష్, వేల్పుల సురయ్య తదితరులున్నారు.

# చెట్ల రమణను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు చెట్ల రమణ జ్వరంతో జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి, అర్పపల్లి నాయకులు కొండ ప్రభాకర్ తమ్ముడు కొండ మురళి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట నాయకులు రవీంధర్‌రెడ్డి, వంశీ, కూతురు రాజేష్, శెట్టి శ్రీనివాస్, సుమన్‌రావు, పూసల పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీరామ్ డ్రెస్సెస్ యజమాని తోపుడునురి రమేష్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట కౌన్సిలర్‌లు పిట్ట ధర్మరాజు, కప్పల శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు గిరి, జనగణమన గంగాధర్, నీలగిరి రాజేంధర్, తదితరులు ఉన్నారు. లచ్చన్న, కొలగాని రాజు, నరేష్, వెంకటి, మల్లేష్, శ్రీనివాస్, కొలగాని మధు, తదితరులు ఉన్నారు.

# బహుజనులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ

## పేద వారికి పెద్ద కొడుకుగా ఉన్న శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

బహుజనులకు అండగా నిలుస్తు వారికి అన్నివిధాలుగా అదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంథని నియోజకవర్గంలోని పేదవారికి రైతులకు పెద్దకొడుకుగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ముందుండి పనిచేస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారికి కాం గ్రెస్ పార్టీ జెండా ధైర్యాన్ని ఇస్తుందని ప్రస్తుత దొరల పాలనను అంతమొందించి ఇందిరమ్మ పాలనను తీసుకవచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. తెలంగాణ రా ష్ట్ర సాధనకోసం 1200 మంది విద్యార్థుల బలిదానాన్ని చూసి చలించిపోయిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెష్ పార్టీని ఆదరించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కెసిఆర్ పాలన నియంతను మరిపించేలా ఉందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బందు, గృహాలక్ష్మి పథకాలను ప్రజలను మోసం చేయానికి ప్రయత్నిస్తున్నాడని ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం వారి ఆస్తులు అమ్ముకుని కోచింగ్‌లు తీసుకుంటే పరీక్షలు నిర్వహించే స్థితిలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలో బహుజనునలు వారి కులవృత్తుల పేరుతో మోసనం చేయటానికి బిఆర్‌ఎస్



ప్రభుత్వం చూస్తుదన్నారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు తిరిగి అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవటానికి బహుజనులు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర ్గంలో శ్రీదర్‌బాబుకు అండగా బహుజనులు,బడుగు బలహీన వర్గాల వారు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టేవిధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మంథని మండల బిసిసెల్ అద్యక్షుడు అయిలి శ్రీనివాస్, జిల్లా ప్రదానకార్యదర్శి గోటికార్ కిషన్, జిల్లా నాయకులు మాడిచి రవితేజగౌడ్, అల్లం కుమార స్వామి, బండారి సందానందం, భండారి వరప్రసాద్, నాగుల రాజయ్య, ఊరగొండ గణేష్, గడ్డం రాజుగౌడ్, కోరబోయిన కృష్ణవంశీ, తాళ్లపల్లి సత్యనారాయణ, ఎండి పాహెబ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షేశ్వరాలయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీబిక్షేశ్వరాలయంలో శుక్రవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. శైవక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన మంథని పట్టణంలో 5 ప్రధాన శివాలయాలు శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిక్షేశ్వరస్వామి, శ్రీ గౌతమేశ్వరస్వామి, శ్రీ శిలేశ్వర- సిద్దేశ్వర స్వామి దేవాలయాలు ఉనా ్నయి. కాగా ప్రతినెల అమావాస్యకు ముందు వచ్చే మాస శివరాత్రిని పురస్కరించుకుని బిక్షేశ్వరస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దక్షణ భారతదేశంలో పశ్చిమ ముఖద్వారం కల్గిన ఏకైక శివాలయంగా ఈ దేవాలయానినకి పేరుంది, ఈ కార్యక్రమం లోక కళ్యాణం కోసం నిర్వహించినట్లు వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజ్జల గణేష్‌శర్మ, నల్లగొండ వెంకన్న శర్మ, శ్రీరాంభట్ల ఆదిత్య శర్మ, రంగి రాజన్న



శర్మ, పల్లి సంజీవ్‌శర్మ, మహవాది విజయ్‌కుమార్ శర్మ, హరిశర్మ, త్రయంబక్‌శర్మ, సృజన్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, అభిరాం శర ్మ, రామ్‌చరణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడివో సమీక్షా సమావేశం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలోని గ్రామాల్లో ఏలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా గ్రామపంచాయితీ కార్యదర్శులు జాగ్రత్తవహించాలని ఇంఛార్జీ ఎంపిడివో శేషయ్యసూరి అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలని బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో తగు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు మారుతి, నరేష్, రమణ హారీష్, రేణుక, ఆనందచారి, రాజ్యలక్ష్మి,ప్రశాంత్, వికాస్‌కుమార్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాయంలో హుండీ చోరీ

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవా లయ ంలో హుండీని గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఎత్తు ె ళ్లారు. దేవాలయం నుండి ఎత్తుకెళ్లిన హుండీని పక్కనే పంటపోలాల్లో హుండీని పడేసి వెళ్లిపోయారు. కాగ గత కొద్ది నెలల ముందు పెద్దమ్మగుడిలో కూడ దొంగలు హుండీని ఎత్తుకెళ్లారని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంలో పోలీసులు చొరవ చూపి దొంగలను పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పేరుకే మంత్రి కెటిఆర్ దత్తత గ్రామం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మంత్రి కెటిఆర్ దత్తత తీసుకున్న గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామం ఐదు సంవత్సరాలుగా పేరుకే దత్తత గ్రామమని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఆరోపించారు. గ్రామానికి చెందిన 50 మహిళలు, యువకులు ఆయన సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలో మంత్రి దత్తత తీసుకున్న గ్రామంలో దళిత, బీసీ బంధులేదని, గృహలక్ష్మి పథకం అమలుకాలేదని, మిషన్ భగిరథ నీళ్లు రావని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, చెత్త ట్రాక్టర్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు పత్తి స్వామి, పరుషగౌడ్, తిరుపతిరెడ్డి, మహేష్‌యాదవ్, అరవింద్‌గౌడ్, రమేష్, విగ్నేష్, మల్లేష్‌యాదవ్, బాలరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.




# చండూరు మున్సిపాలిటీలో వాహన తనిఖీలు

చండూరు,13అక్టోబర్,ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీల్లో భాగంగా చండూరులో పోలీసులు విస్తృతంగా తనిఖిలు చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం సిఐ వెంకటయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్ తమ సిబ్బందితో చండూరు మున్సి పాలిటీలో వాహనాలను తనిఖీ చేశారు. అనుమానితుల నుండి వివరాలను సకరిస్తున్నట్లు తెలిపారు.వాహనదారులు వాహన పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని, డబ్బులు తీసుకెళ్ళే క్రమంలో వాటికి సంబందించిన రసీదుల ఉంచుకోవాలని సూచించారు.ప్రైవేటు వాహనాలతో , ఆర్టీసి బస్టులను కూడా తనిఖి చేస్తున్నారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది సురేష్, నరేష్, అనంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఉచిత స్పోర్ట్స్ క్యాంప్

చండూరు,13అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో కళాశాలలో ఉచిత స్పోర్ట్స్ క్యాంప్ ఈ నెల 13నుండి 23వరకు దసరా సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు ,యువకులకు కరాటే ,వాలీబాల్ ,యోగా బాస్కెట్‌బాల్,కోకో ,అథ్లెటిక్స్ తదితర క్రీడలలో నిష్ణాతులైన కోచ్‌లతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. ఈ అవకాశాన్ని చండూరు , పరిసర ప్రాంత ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.ఆటలు మానసిక , శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో అద్యాపకులు వినోద్‌కుమార్, కృష్ణయ్య, మహమూద్ ,చారి ,తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

## .... నారబోయిన రవిముదిరాజ్

మర్రిగూడ,13అక్టోబర్,ప్రభాతవార్త:

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయ కులు నారబోయిన రవిముదిరాజ్ అన్నారు. శుక్రవారం మర్రిగూడలో జరి గిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న చండూరు మం డల కేంద్రం బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్య పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపట్టాలి : కలెక్టర్


**మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళిని అమలులో ఉన్నందున రాష్ట్ర సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో అధికారులు తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం టేయిల్‌పాండ్ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. అనంతరం దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోభపెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీలు క్షుణంగా చేయాలని అధికారులను ఆదేశించారు. అడవిదేవులపల్లిలో తహశీల్ధార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండలంలో పోలింగ్ బూత్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. అయన వెంట అర్డీఓ



చెన్నయ్య, డిఎస్పి కె.వెంకటగిరి, రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ రవికుమార్‌లున్నారు.

# సూర్యాపేట జిల్లా ఎస్పీగా బీకే రాహుల్ హెగ్డే

**సూర్యాపేటక్రైం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌గా బీకే రాహుల్ హెగ్డే నియమింపబడ్డారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన బదిలీలలో బాగంగా గత రెండు సంవత్సరాలుగా సూర్యాపేట ఎస్పీగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ బదిలీ కావడంతో శుక్రవారం వరకు అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు ఇంచార్జి ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నాం ఐపీఎస్‌ల బదిలీల్లో బాగంగా రాహుల్ హెగ్డేను సూర్యాపేట ఎస్పీగా బదిలీ చేశారు. 2014 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాహుల్ కర్ణాటకకు ఇంజనీరింగ్‌లో బీటెక్ చేశారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఐపీఎస్‌గా సెలెక్ట్ అయిన ప్రతిబావంతుడుగా రాహుల్ హెగ్డేను చెపుతుంటారు. మొదటగా 2015 లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరు నాగారం అడిషనల్ ఏస్పీగా బాద్యతలు చేపట్టిన ఆయన 2018 లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు ఐదు సంవత్సరాల ఎనిమిది నెలల పాటు నిర్వర్తించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రాపిక్ విభాగంలో డిప్యూటి కమిషనర్‌గా ప్రిబవరి 2023 నుంచి పనిచేస్తున్నారు.



# సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర పోలీసుల బలగాల మోహరింపు

## జిల్లా ఎస్పీ ఆపూర్వరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**మర్రిగూడ,13అక్టోబర్,ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో శాంతి భద్రతల దృష్ట్యా కేంద్ర బలగాలను మోహరించనున్నట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు వెల్లడించారు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురం గేట్‌వద్ద పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 20శాతం గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ నెల 6వ తేదీనుండ 2కోట్ల 30లక్షల నగదు , 17 లక్షల లిక్కరు ,12లక్షల గంజాయి,12లక్షల విలువ చేసే బంగారం,వెండి ఆభరణాలను తనిఖీలలో పట్టుకున్నామన్నారు. ప్రస్తుతం వాడపల్లి,నాగార్జున సాగర్, అడవిదేవులపల్లిలో అంతరాష్ట్ర చెక్‌పోస్టుల్లో తనిఖీలు యదావిధిగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కాగానే జిల్లాల పరిధిలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసేందుకు పలు ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు పని చేస్తున్నాయని , వీటి సంఖ్య పెంచనున్నట్లు తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో



జిల్లా పోలీసులకు ఇప్పటికే పలు అంశాలపట్ల శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. గ్రామాలలో బెల్టు షాపులను పూర్తిగా నిషేధించామన్నారు. రహస్యంగా బెల్టు షాపులను నిర్వహిస్తే వ్యాపారులపై పిడి యాక్టు తరహా కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్‌మేరకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు వారి కార్యకలాపాలను నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం ఆమె మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట సిఐ నవీన్‌కుమార్ ,ఎస్ఐ రంగారెడ్డి ఉన్నారు.

# రూ.4.3లక్షల నగదు, మద్యం స్వాధీనం

## మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో శుక్రవారం రూ.4లక్షల 30వేల మేర నగదు, మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా వాహన తనిఖీలు చేసిన మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులకు రూ.2.46లక్షల500,వాడపల్లి పోలీసులకు రూ.51వేల నగదు పట్టుబడింది. మిగతా విలువ మేరుకు మద్యం సీసాలు పట్టుబడినట్లు పేర్కొన్నారు.

# పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా గాంజాయి పట్టివేత



**చౌటుప్పల్, అక్టోబర్ 13 పభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ టోల్‌గేట్ వద్ద చౌటుప్పల్ పోలీసులు, మహేశ్వరం జోన్ ఎస్‌ఓటి పోలీసు బృందం ప్రత్యేక తనిఖీలు చేపట్టి అక్రమంగా అంతర్‌రాష్ట్ర మాదక ద్రవ్యాల రాకెట్‌ను ఛేదించారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో సిపి డిఎస్.చౌహాన్ పట్టుబడిన 200 కేజిల గంజాయిని పరిశీలించి కేసు వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర కందలి గ్రామం, నారాయణగావ్ మండలం పూణే జిల్లాకు చెందిన సందీప్ అనిల్ ఇంద్రేకర్(37), అదే గ్రామానికి చెందిన విశాల్ కందుగడ్డి(36), ఒడిశాకు చెందిన లక్ష్మణ్‌లు ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురై అక్రమ వ్యాపారాల వైపు వెళ్లారు. మహారాష్ట్ర, ఒడిశాల నుంచి అక్రమంగా గాంజాను తరలించి డబ్బు సంపాదిస్తున్నారు. ఈ తరుణంలో ఇతే రుణంలో పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో పోలీసుల నుంచి తప్పించుకోవాలని కారు డ్యాష్ బోర్డుపై మహారాష్ట్ర పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పిక్ క్యాప్‌ను ఉంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేశాడు. పక్కా విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలను తనికీ చేస్తున్న సమయంలో హుంధాయ్ కారులో నిషేదిత 200 కెజిల గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వాహనాన్ని సీజ్ చేసి అందులో ఉన్న మహారాష్ట్ర కందలి గ్రామం, నారాయణగావ్ మండలం పూణే జిల్లాకు చెందిన సందీప్ అనిల్ ఇంద్రేకర్(37), అదే గ్రామానికి చెందిన విశాల్ కందుగడ్డి(36)లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి నిషేదిత గంజాయి, వాహనం, రెండు మోబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. ఇదే ఇందితులు గత రెండు నెలలక్రితం మహారాష్ట్రలోని పూణెకు 80 కిలోల ఎండు గంజాయిని రవాణా చేశాడని విచారణలో తేలినట్లు ఆయన వెల్లడించారు. మహేశ్వరం ఎస్‌ఓటి డిసిపి మురళీధర్ ఆద్వర్యంలో కేసు నమోదు చేసి ధరా ్యప్తు జరుపుతున్నట్లు సిపి తెలిపారు. కేసు ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించారు.

# సిఎం సభకు స్థల పరిశీలన డిఎస్పీ



**మునుగోడు ఆక్టోబర్ 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో నల్లగొండ జిల్లా మునుగోడుకు ఎన్నికల ప్రచారంలతో భాగంగా ముఖ్యమ ంత్రి కెసిఆర్ పర్యటన ఖరారు అయింది. ఈ నెల 26న మునుగోడులో జరిగే సభలో ఆయన పాల్గొననున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సభ స్థలాన్ని డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి పరిశీలన చేశారు. సభ స్థలాన్ని చుట్టూ పరిశీలన చేసి సిఐ వెంకటయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొండమల్లేపల్లిలో భారీగా నగదు పట్టివేత

**కొండమల్లేపల్లి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పోలీసుల తనిఖీల్లో ఒక కోటి 50 లక్షలు సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద హైదరాబాదులో గల బి.ఎన్.రెడ్డికి చెందిన కన్నెకంటి వెంకటనారాయణ, మూరుకొండ శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై స్థానిక హైదరాబాదు రోడ్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నుండి ఒక కోటి 50 లక్షలు డ్రా చేసుకోని చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లుకి వెళ్తుండగా స్థానిక పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు పోలీస్ సిబ్బంది పట్టుకోని సీజ్ చేశారు. ఈ డబ్బులకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. అలాగే పెళ్లిపాకుల గ్రామానికి చెందిన పేర్ల హైమావతి బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకోని తన భర్తతో పాటు కలిసి బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్తుండగా తన వద్ద ఉన్న రూ.94,500 నగదు పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. దీంతో పాటు హైదరాబాద్ నుండి కొండమల్లేపల్లికి వస్తున్న వికాస్ గంగోపాధ్యాయ వద్ద ఉన్న రూ.84,500 నగదును పట్టుకోని సీజ్ చేశారు. ఈ తనిఖీలలో ఆర్‌డిఓ శ్రీరాములు, ఎఫ్ఎస్‌టి టీం ఇన్‌చార్జి ఎంపిఓ వెంకన్న, తహసీల్దార్ దివ్యరెడ్డి, సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

